# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

బుధవారం, 11 డిసెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

మూడు రోజులపాటు ఢిల్లీ, జైపూర్ పర్యటన

జైపూర్‌లో బంధువుల వివాహానికి..

ఢిల్లీలో పార్టీ పెద్దలతో సమావేశం

కేంద్ర మంత్రులతో భేటీ కానున్న సీఎం



హైదరాబాద్, డిసెంబర్ 10: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూడు రోజుల పాటు ఢిల్లీ, జైపూర్‌లో పర్యటించనున్నారు. ఈ నెల 11,12,13 తేదీల్లో మూడు రోజులపాటు సీఎం పర్యటన - మిగతా 2వ పేజీలో

# మంచువారి ఇంట్లో ఆస్తుల లొల్లి మీడియాపై దాడి

సినీనటుడు మోహన్‌బాబు నివాసం వద్ద ఉద్రిక్తత.. తండ్రి,కొడుకు పరస్పరం ఫిర్యాదులు

జల్‌పల్లి నివాసంలో మనోజ్‌కు నో ఎంట్రీ.. గేటుతోసి లోపలికి.. చిరిగిన చొక్కాతో బయటికి

మీడియా కవరేజీ కోసం వెళ్లిన రిపోర్టర్‌ను కొట్టిన మోహన్‌బాబు .. ఆందోళనకు దిగిన మీడియా

నేడు వ్యక్తిగతంగా హాజరుకావాలని తండ్రీ కొడుకులకు రాచకొండ సీపీ నోటీసులు



**మహేశ్వరం, డిసెంబర్ 10:** మంచు కుటుంబంలో ఆస్తుల వివాదం రచ్చ కెక్కింది. ఆదివారం మొదలైన గొడవ రోజుకో మలుపు తిరిగింది. చివరికి మీడి యాపై దాడి వరకు వెళ్లింది. ఈ గొడవలు మంగళవారం సినీ నటుడు మోహన్‌బాబు పెద్దకుమారుడు విష్ణు రాకతో తార స్థాయికి చేరాయి. విష్ణు దుబాయ్ నుంచి వచ్చి జల్‌పల్లిలోని తండ్రి నివాసానికి చేరుకున్నారు. కొంద రు మధ్యవర్తుల సహాయం తో కుటుంబసభ్యుల మధ్య గొడవలను చల్లార్చడానికి చర్చలు జరిపినట్లు సమాచారం. దాదాపు గొడవ పూర్తిగా చల్లారిందని అనుకునేలోపే సాయంత్రం మంచు మనోజ్ దంపతులు లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయానికి వెళ్లి తమకు రక్షణ కల్పించాలని విన్నవించారు. అనంతరం మంచు మనోజ్ దంపతులు తమ పాపను తీసుకెళ్లేందుకు, తమ సామాగ్రిని తరలించడానికి జల్‌పల్లిలోని మోహన్ బాబు నివాసానికి వెళ్లారు. అక్కడి భద్రతా సిబ్బంది మనోజ్ ను లోపలికి అనుమతించకపోవడంతో కాసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మనోజ్ తన బౌన్సర్ల సహాయంతో గేట్‌ను తన్నుకుంటూ లోపలికి వెళ్లారు. కానీ, మోహన్‌బాబు తన భద్రత సిబ్బందితో కలిసి మనోజ్‌పై దాడి చేసినట్లు సమాచారం. అలాగే మీడియా కవరేజీ కోసం వెళ్లిన ఓ ఛానల్ రిపోర్టర్‌ను మోహన్‌బాబు మైక్ లాక్కొని కొట్టడంతో అతడి చెవి భాగంలో గాయమైంది. మీడియాపై మోహన్‌బాబు దాడిని ఖండిస్తూ విలేకరులు ఆందోళనకు దిగారు. ఆయన వెంటనే క్షమాపణలు చెప్పాలని పలు సంఘాలు డిమాండ్ చేశాయి. దాడిని తెలంగాణ ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మసాదే లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి వెంకట్ ఖండించారు. నోటికొ చ్చినట్లు మాట్లాడిన మోహన్‌బాబు తన మాటలను ఉపసంహరించు కోవాలని వారు డిమాండ్ చేశారు. మరో వైపు ఈ పరిణామాల నేపథ్యంలో రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు మంచు మోహన్‌బాబు, మనోజ్ గన్‌లను పోలీసులు సీజ్ చేశారు.

**పరస్పరం ఫిర్యాదు చేసుకున్న తండ్రీకొడుకులు..**

హైదరాబాద్ నగర శివారులోని జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో మంచు టౌన్‌షిప్ (ఫామ్‌హౌస్)లో నాలుగు రోజుల క్రితం తండ్రి మోహన్‌బాబు, కొడుకు మంచు మనోజ్ కుమార్‌కు మధ్య ఆర్థిక విషయాలతోపాటు ఆస్తుల విషయంలో గొడవ జరగడం సినీ పరిశ్రమతోపాటు అభిమానుల్లో హాట్ టాఫిక్‌గా మారింది. తనపై దాడి చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మంచు మనోజ్ కుమార్ సోమవారం సాయంత్రం పహాడిషరీఫ్ ఇన్స్‌పెక్టర్ గురువారెడ్డికి స్వయంగా వెళ్లి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు మోహన్‌బాబుపై 329, 351, 115 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మనోజ్ ఫిర్యాదు చేసిన కొద్ది సేపటికే మోహన్‌బాబు తన కొడుకు మనోజ్, కోడలు మౌనికపై రాచకొండ కమిషనర్‌కు వాట్సాఫ్ ద్వారా ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది. ఫిర్యాదులో తనకు మనోజ్, మౌనికలతోపాటు వారి అనుచరుల నుంచి రక్షణ కల్పించాలని, ఆస్తులతో పాటు విలువైన వస్తువులకు భద్రత కల్పించాలని కోరారు. అంతేకాకుండా మంచు ఫామ్ హౌస్‌లో నుంచి మనోజ్, మౌనికలను బయటకు పంపించి తనకు సెక్యూరీటి పెంచాలని మోహన్‌బాబు విన్నవించుకున్నారు. మోహన్‌బాబు ఫిర్యాదును స్వీకరించిన రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు ఫిర్యాదు లేఖను పహాడిషరీఫ్ ఇన్స్‌పెక్టర్‌కు పార్వర్డ్ చేశారు. తండ్రీకొడుకులు పరస్పరం ఫిర్యాదులు చేసుకోవడంతో ఈ గొడవలు ఎక్కడికి దారితీస్తాయోననే చర్చ మొదలైంది.

**మంచు విష్ణు రాకతో జల్‌పల్లిలో ఉత్కంఠ..**

సినిమా షూటింగ్ నేపథ్యంలో దుబాయ్‌లో ఉన్న మంచు విష్ణు తన తండ్రి మోహన్‌బాబు, సోదరుడు మంచు మనోజ్‌ల మధ్య జరిగిన గొడవ విషయం తెలిసి మంగళవారం దుబాయ్ - మిగతా 2వ పేజీలో

# వేతనం ఫిక్స్ చేయాలి

ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.18 వేలతోపాటు

పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్

ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే నిర్ణయించాలి

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్ డిమాండ్

కోఠిలో ఆశా కార్యకర్తల భారీ ధర్నా



**2023 సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 9 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఆశా కార్యకర్తల నిరవధిక సమ్మె సందర్భంగా అప్పటి హెల్త్ డైరెక్టర్ ప్రత్యేక కమిటీ ఏర్పాటుచేసి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఆశా కార్యకర్తల వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆరోగ్య శాఖ కమిషనర్‌తో జరిగిన చర్చల్లో భాగంగా రూ.50 లక్షల ఇన్సూరెన్స్, ఖర్చుల నిమిత్తం రూ.50 వేలతోపాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం, ఆరోగ్య శాఖ కమిషనర్ గతంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి.**

**- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్**

**హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 10:** ప్రస్తుత శీతాకాల అసెంబ్లీ సమావేశంలోనే ఆశా కార్యకర్తలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం చెల్లించేందుకు నిర్ణయించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే వెం కటేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.18 వేలతోపాటు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ కోఠిలోని ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆశా కార్యకర్తల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పీ జయలక్ష్మిఅధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ.. 2023 సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 9 వరకూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఆశా కార్యకర్తల నిరవధిక సమ్మె సందర్భంగా అప్పటి హెల్త్ డైరెక్టర్ ప్రత్యేక కమిటీ ఏర్పాటుచేసి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఆశాల వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆరోగ్య శాఖ కమిషనర్‌తో జరిగిన చర్చల్లో భాగంగా రూ.50 లక్షల ఇన్సూరెన్స్, ఖర్చుల నిమిత్తం రూ.50 వేలతోపాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని - మిగతా 2వ పేజీలో



# బరిలో బండి సంజయ్

సంక్రాంతి తర్వాతే బీజేపీకి కొత్త అధ్యక్షుడు

సంస్థాగత ఎన్నికల ఆలస్యంతో మారిన ముహూర్తం

తెలంగాణ బీజేపీలో కొనసాగుతున్న సస్పెన్స్

**హైదరాబాద్, డిసెంబర్ 10:** తెలంగాణ బీజేపీ అధ్యక్షుని ఎంపికకు సంక్రాంతి అడ్డుపడింది. సంక్రాంతి లోపు కీడు దినాలు ఉన్నాయని, ఆ తర్వాతే కొత్త అధ్యక్షుని ఎంపిక జరిపే అవకాశం ఉందని పార్టీ నేతలు చెప్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో ఈ నెల 26 లోపు ముగియాల్సిన సంస్థాగత ఎన్నికల ప్రక్రి య ఆలస్యం కావడంతో సంక్రాంతి తర్వాతే కొత్త అధ్యక్షుని నియామకం ఉంటుందని తెలుస్తోంది. అధ్యక్ష ఎన్నిక ఆలస్యం అవుతున్న కొద్దీ తెరపైకి కొత్త పేర్లు వచ్చి చేరు తున్నాయి. 2023లో ఎన్నికల ముందు మార్చిన అప్పటి అధ్యక్షుడు బండి సంజయ్ పేరు మళ్లీ తెరపైకి వచ్చింది. కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి కొత్త అధ్యక్షుడు ఎవరు? అనే అంశంపై చర్చ జరుగుతూనే ఉన్న నేపథ్యంలో రాష్ట్రానికి - మిగతా 2వ పేజీలో

# గిరిజన గురుకులంలో 30 మందికి అస్వస్థత

తాండూరులో ఘటన.. చికిత్స పొందుతున్న 15 మంది విద్యార్థినులు





**వికారాబాద్, డిసెంబర్10:** రాష్ట్రంలోని గురుకులాలు, ప్రభుత్వ వసతిగృహాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం కమిటీని ఏర్పాటుచేసి, నాణ్యమైన ఆహారం అందించేందుకు మార్గ దర్శకాలు విడుదలచేసినా ఆహారం వికటించి అస్వస్థతకు గురవుతున్న ఘటనలు ఆగట్లేదు. తాజాగా మంగళవారం వికారాబాద్ జిల్లాలోని తాండూరు గిరిజన సంక్షేమ బాలికల వసతిగృహంలో కలుషిత ఆహారం తిని 30 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. ఉదయం కిచిడి తిన్న కొద్దిసేపటికే విద్యార్థినులు వాంతులు చేసుకోవడంతోపాటు కడుపు నొప్పితో ఇబ్బంది పడ్డారు. గమనించిన వసతిగృహ సిబ్బంది విద్యార్థినులకు ప్రాథమిక చికిత్స అందజేశారు. వీరిలో 15 మందిని తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఫుడ్ ఫాయిజన్ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు వెంటనే వసతిగృహానికి వెళ్లి వారి పిల్లలను ప్రైవేటు క్లినిక్‌లకు తీసుకెళ్లి వైద్యం చేయించారు. ఉదయం కిచిడి తిన్న వారిలో 15 మంది ఎక్కువ అస్వస్థతకు గురైనట్టు విద్యార్థినులు తెలిపారు. గత కొంతకాలంగా రాష్ట్రంలో తరచూ ఫుడ్‌పాయిజన్ ఘటనలు జరుగుతున్నా.. వసతిగృహాల సిబ్బంది తీరు మార్చుకోకుండా పురుగుల అన్నం, కలుషిత కూరలు వడ్డించడంతోనే ఇలాంటి పరిస్థితులు పునరావృతం అవుతున్నట్టు విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. - మిగతా 2వ పేజీలో



# పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ తల్లి

రాష్ట్రగేయం కూడా..

2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు

2026-27 నుంచి సిలబస్‌లో మార్పులు

భాషా మాధ్యమంపై విద్యాశాఖ, విద్యాకమిషన్ తలోదారి

**హైదరాబాద్, డిసెంబర్ 10:** పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ తల్లి చిత్రపటాన్ని, తెలంగాణ గేయం ముద్రించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఇటీవలే రాష్ట్ర గేయం 'జయ జయహే తెలంగాణ', తెలంగాణ తల్లి నూతన విగ్రహాన్ని ప్రభుత్వం ఆమోదించిన నేపథ్యంలో పాఠ్యపుస్తకాల్లో ఈ రెండింటినీ ముద్రించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. 2025-26 విద్యా సంవత్సరంలో ఇచ్చే పాఠ్యపుస్తకాల్లో వీటిని ముద్రించనున్నారు. దీనిపై ఇప్పటికే కసరత్తు ప్రారంభించినట్టు పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నర్సింహారెడ్డి మీడియాతో చెప్పారు. అయితే వచ్చే విద్యాసంవత్సరంలో పాఠ్యపుస్తకాలను ఏ మాధ్యమంలో - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం, 11 డిసెంబర్, 2024




# వేతనం ఫిక్స్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం, ఆరోగ్య శాఖ కమిషనర్ గతంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నా రు. తెలంగాణ ఆశా కార్యకర్తల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి మాట్లాడుతూ.. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలనీ, ఆశాలకు ఇస్తున్న వేతనంలో సగం పింఛన్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆరు నెలల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఏఎన్ఎం, జీఎన్ఎం ట్రైనింగ్ పూర్తయిన ఆశాలకు ఏఎన్ఎం, జేఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్స్ కల్పించాలని కోరారు. 2021 జూలై నుంచి చెల్లించాల్సిన 6 నెలల పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్‌చేశారు. అనంతరం ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో జరిగిన చర్చల్లో ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. అంతకంటే ముం దు జాయింట్ డైరెక్టర్ రాజేశం, కృష్ణవేణిలు ధర్నా వద్దకు వచ్చి ఆశాల సమస్యలపై సానుకూలంగా స్పందించారు. ధర్నాలో యూని యన్ నాయకులు నీలాదేవి, పద్మ, యాద మ్మ, సునిత, బుచ్చమ్మ, సాధన, కళావతి, బాలమణి, ధనలక్ష్మి, మహేశ్వరి, వరలక్ష్మి, ప్రవీణ, మంగ తదితరులు పాల్గొన్నారు.

### ఆశాల విధులు ఇలా..

- సీజనల్ వ్యాధులు, అక్షరాస్యత అంశాలపై సర్వేతో టీబీ కేసులను గుర్తించడం, టీబీ కిట్లను పేషెంట్లకు అందజేయడం
- ప్రభుత్వం నుంచి ఏ కొత్త పథకం వచ్చినా సర్వే చేపట్టడం, ఆ పథకంలో భాగస్వామ్యమై పనిచేయడం
- ఇంటింటికి తిరిగి పెళ్లి అయిన కొత్త జం టలను గుర్తించి నమోదు చేసుకోవాలి
- గర్భిణులను గుర్తించడం, వారికి ప్రతివారం చెకప్‌ను ఫాలోఅప్ చేయడం, మందుల పంపిణీ, సక్రమంగా టీకాలు వేయడం, ముందస్తు జాగ్రత్తలు పాటించేలా అవగాహన కల్పించడం, ప్రభుత్వ దవాఖానాల్లోనే ప్రసవం అయ్యేలా అవగాహన కల్పించడం
- పరిసరాలలో దోమల వ్యాప్తి నివారణకు ప్రతి మంగళ, శుక్రవారాలలో డ్రై డే పాటించేలా చూడటం
- ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పీహెచ్‌సీ కేంద్రాలలో విధులు.
- ప్రభుత్వం నిర్వహించే పలు పరీక్షా కేంద్రాల వద్ద, జాతరలు, ఉత్సవాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించడం
- 104, 108 విధులతోపాటు హెల్త్ సర్వేలో భాగంగా ఇంటింటికి వెళ్లినప్పుడు వాట్సాప్ ద్వారా ఫొటోలు తీసి అధికారులకు పంపడం.

### ఆశా వర్కర్ల మీద దాష్టీకం : ఎమ్మెల్సీ కవిత

ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఆమె మాట్లాడుతూ.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆశా వర్కర్లను గౌరవంగా ప్రగతి భవన్‌కు పిలిపించి మాట్లాడి వారి వేతనాలను పెంచారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి మాత్రం ఆశా వర్కర్ల మీద దాష్టికం జరుగుతుంటే చూస్తూ ఊరుకున్నారని పేర్కొన్నారు. ఒకపక్క పేద తల్లి విగ్రహాన్ని పెట్టామని చెబుతున్న ముఖ్యమంత్రి ఆశా వర్కర్ల మీద చేస్తున్న దాష్టీకాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

### ఆశాల సమస్యలపై అసెంబ్లీలో కొడ్లాడతాం: కేటీఆర్

ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రూ.18వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆశా వర్కర్లు చేపట్టిన ధర్నాలో పోలీసులు వ్యవహరించిన తీరు సరికాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ధర్నా సందర్భంగా పోలీసుల దాడిలో గాయపడి ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆశవర్కర్లు.. రహీంబీ, సంతోషను మంగళవారం కేటీఆర్ పరామర్శించారు. అనంతరం ఓపీ బ్లాక్ ఎదుట విలేకరులతో కేటీఆర్ మాట్లాడుతూ.. ఆశ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, వారి తరఫున అసెంబ్లీలో తాము కొట్లాడుతామని స్పష్టం చేశారు. ఘటన జరిగి 24గంటలు గడుస్తున్నా ఈ విషయమై సీఎం స్పందించకపోవడం దారుణమన్నారు. కరోనా సమయంలోనూ ఆశాలు వారి ప్రాణాలను లెక్కచేయకుండా సేవలందించారని గుర్తుచేశారు. అలాంటి ఆడబిడ్డలపై పోలీసులు భౌతికదాడులకు దిగడంపై మండిపడ్డారు. ఆడబిడ్డలపై చేయి వేసిన పోలీసు అధికారులను డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సబితారెడ్డి, మహమూద్ అలీ, జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# బరిలో బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

రాబోయే బీజేపీ కొత్త బాస్ ఎవరనే దానిపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. ఇప్పటి వరకు ప్రచారంలో ఉన్న పేర్లు కాకుండా కొత్త పేర్లు తెరపైకి రావడంతో ఆశావహుల్లో కలవరం మొదలైంది. మరోవైపు బూత్ కమిటీలు డిసెంబర్ 10 నాటికే పూర్తయ్యి.. మండల కమిటీల ఎంపిక ప్రారంభంకావాల్సి ఉన్నప్పటికీ ఇంకా బూత్ కమిటీలు పూర్తి అవ్వలేదు. దీంతో రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక కూడా ఆలస్యమవుతోందని తెలుస్తోంది.

### అనూహ్యంగా బండి సంజయ్ పేరు

బండి సంజయ్ పీరియడ్‌లో రాష్ట్రం లో బీజేపీకి ఊపు వచ్చిందని.. ఆయనకు మరోసారి అవకాశం ఇస్తే పార్టీ మళ్లీ ఊహించని విధంగా బలపడుతుందని అధిష్ఠానం భావిస్తున్నట్టు పార్టీకి చెందిన ముఖ్య నేతలు చెప్తున్నారు. ఈ నెల 7న సరూర్‌నగర్‌లో జరిగిన బీజేపీ బహిరంగ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన డెడ్‌లైన్ వ్యాఖ్యలు కూడా ఆయన తిరిగి అధ్యక్ష పదవిని చేపట్టేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారనే విధంగా చర్చ జరుగుతోంది. ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని బండి హెచ్చరించారు. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డెడ్‌లైన్ విధించాల్సిందిపోయి.. బండి సంజయ్ విధించడం పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశమైంది. 2020 మార్చి 11 నుంచి 2023 జులై 4 వరకు బీజేపీ తెలంగాణ అధ్యక్షునిగా పనిచేసిన సమయంలో బండి సంజయ్.. రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తప్పకుండా తెస్తాడనే విధంగా చర్చ జరిగింది. అయితే కొందరు సీనియర్ నేతలు పార్టీకి నష్టం జరుగుతోందని చెప్పుడు మాటలతో అధిష్ఠానాన్ని ప్రభావితం చేసి ఎన్నికలకు ఆర్నెళ్ల ముందు ఆయన పదవి కోల్పోయేలా చేశారని అప్పట్లో ప్రచారం జరిగింది. బండిని తప్పించడం వల్ల పార్టీకి ఎంత నష్టం జరిగిందో గుర్తించిన అధిష్ఠానం తిరిగి ఆయనకే పట్టం కట్టాలని ఆలోచన చేస్తోందనే చర్చ జరుగుతోంది. దక్షిణాదిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిన బీజేపీ అధిష్ఠానం తెలంగాణను గేట్‌వేగా మార్చు కుంది. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అధికార పార్టీతో సమానంగా ఎంపీ సీట్లు సాధించడంతో తెలంగాణపై ఆశలు పెట్టుకుంది. ఎలాగైనా తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగరవేయాలని భావిస్తోంది. అందులో భాగంగా రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసిన బండికే రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే 2028లో పార్టీ అధికారంలోకి వస్తుందని జాతీయ నాయకత్వంతో పాటు ఆర్‌ఎస్ఎస్ భావిస్తున్నట్టు సమాచారం.

# మన తెలంగాణ తల్లి బహుజనుల అమ్మ

(మొదటి పేజీ తరువాయి)

నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చారు. అక్కడి నుంచి ఆయన కారులో నేరుగా జల్‌పల్లిలోని మంచు టౌన్‌షిప్ ఫామ్‌హౌస్‌కు చేరుకున్నారు. విష్ణు రాకతో ఒక్కసారిగా మంచు ఫామ్‌హౌస్ వద్ద ఉత్కంఠ నెలకొంది. అన్నదమ్ముల మధ్య ఫామ్‌హౌస్‌లో ఏం జరుగుతుందోననే టెన్షన్ వాతావరణం కనిపించింది. అయితే విష్ణు వచ్చిన కొద్ది సేపటికే పహాడిషరీఫ్ పోలీసులు ఫామ్‌హౌస్‌కు వచ్చి ముందుగా మనోజ్‌కుమార్ వెంట ఉన్న బౌన్సర్లను ఇంటి నుంచి బయటకు పంపించారు. ఆ తరువాత మనోజ్ కుమార్‌తోపాటు ఆయన భార్య మౌనికను కూడా ఇంటి నుంచి బయటకు పంపించారు. ఇంట్లో నుంచి భార్యతోపాటు మనోజ్ బయటకు రావడంతో ఒక్కసారిగా అందరూ షాక్‌కు గురయ్యారు.

### ఆస్తుల కోసం కాదు.. ఆత్మ గౌరవం కోసం: మనోజ్

బయటకు వచ్చిన అనంతరం మంచు మనోజ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. నేను ఆస్తుల కోసం, డబ్బు కోసం ఆశ పడటం లేదు.. నా ఆత్మ గౌరవం కోసం పోరాటం చేస్తున్నానని అన్నారు. నా బిడ్డలు ఇంట్లో ఉండగా పోలీసులు వచ్చి ఏకపక్షంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు. విష్ణు అనుచరులే సీసీ ఫుటేజ్ మొత్తాన్ని మాయం చేశారని, ఇంటిలో ఉన్న సీసీ కెమెరాలు అన్నింటిని విజయరెడ్డి, కిరణ్‌రెడ్డి తీసుకొని వెళ్లిపోయారని మంచు మనోజ్ ఆరోపించారు. న్యాయం కోసం ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డి.. డిప్యూటీ సీఎంలు పవన్‌కల్యాణ్, మల్లు భట్టి విక్ర మార్కతోపాటు తెలంగాణ డీజీపీ డాక్టర్ జితేందర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తానన్నారు. నా భార్య, పిల్లలకు రక్షణ లేకుండాపోయిందని, అందుకే కుటుంబ సభ్యులతో పోరాటం చేస్తున్నానని అన్నారు.

### అదనపు డీజీపీని కలిసిన మనోజ్ దంపతులు..

మంచు ఫ్యామిలీ గొడవల నేపథ్యంలో తమకు రక్షణ కల్పించాలని మంచు మనోజ్ దంపతులు మంగళవారం సాయంత్రం లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయానికి వెళ్లి అదనపు డీజీపీ మహేశ్ భగవత్‌ను కలిశారు. తన ఫ్యామిలీలో చోటు చేసుకున్న తాజా పరిణామాలను వివరించా రు. తమకు, కుబుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, భద్రత కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన అదనపు డీజీపీ.. రాచకొండ సీపీని కలిసి ఫిర్యాదు చేయాలని వారికి సూచించినట్లు సమాచారం. అంతకు ముందు ఇంటెలిజెన్స్ డీజీ శివధర్‌రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు.

### స్టాఫ్ కారణంగానే గొడవ జరిగింది

ఇంట్లో నుంచి బయటకు వచ్చిన పనిమనిషిని మీడియా పలకరించగా ఆమె మాట కలిపారు. మోహన్‌బాబు ఇంట్లో గొడవలు ఎందుకు జరుగుతున్నాయి.. కారణం ఎవరు? అనే కోణంలో ప్రశ్నించగా ఆమె స్పందించారు. ఈ నెల 7న రాత్రి సమయంలో స్టాఫ్ విషయంలో మనోజ్‌కుమార్ దు రుసుగా ప్రవర్తించాడని, అందుకు మోహన్‌బాబు స్టాఫ్ పట్ల మర్యాదగా నడుచుకోకుంటే మర్యాదగా ఉండదు అం టూ మనోజ్‌ను హెచ్చరించినట్లు తెలిపారు. మాటామాటా పెరిగి మోహన్‌బా బుపై మనోజ్ కుమార్ చేయి చేసుకున్నట్లు ఆమె చెప్పారు. భూమా మౌనికను మనోజ్ పెండ్లి చేసుకోవడం కూడా మోహన్‌బాబు కుటుంబ సభ్యులకు ఇష్టంలే దని ఆమె పేర్కొన్నారు.

### హాస్పిటల్‌లో చేరిన మోహన్‌బాబు

మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో మోహన్‌బాబు అస్వస్థతకు గురయ్యారు. దీంతో మంచు విష్ణు హుటాహుటిన మోహన్‌బాబును గచ్చిబౌలిలోని కాంటినెంటల్ హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. వైద్య పరీక్షల అనంతరం మోహన్‌బాబుకు వైద్యులు చికిత్స అందించారు. ప్రస్తుతం మోహన్‌బాబు ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

### నార్సింగిలో ఇంటిని పరిశీలించిన మంచు మనోజ్

రాజేంద్రనగర్: తన ఇంటి గొడవల నేపథ్యంలో మంచు మనోజ్ నార్సింగిలోని ముప్పా సమీపంలో ఉన్న తన ఇంటిని (కార్యాలయం) పరిశీలించారు. మంగళవారం మధ్యాహ్నం జల్‌పల్లిలోని ఇంట్లో ఉన్న సామగ్రిని తరలించేందుకు మనోజ్ ఏర్పాట్లు చేసుకున్నాడు.

### రాచకొండ సీపీ నోటీసులు

మంచు కుటుంబంలో జరుగుతున్న గొడవల నేపథ్యంలో మంచు మోహన్‌బాబు ఆయన కుమారులు విష్ణు, మనోజ్‌లకు అదనపు మేజిస్ట్రేట్ హోదాలో రాచకొండ సీపీ సుధీర్‌బాబు నోటీసులు జారీచేశారు. ఈ రోజు ఉదయం 10:30 గంటలకు నేరెడ్‌మెట్‌లోని తన కార్యాలయంలో వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని సీపీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాచకొండ సీపీ ఆదేశా ల మేరకు ఇప్పటికే మోహన్‌బాబు, మనోజ్‌ల తుపాకులను ఫిలింనగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## గారాబంగా పెంచా కదరా!

### మోహన్‌బాబు ఆడియో సందేశం

**హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 10:** తన కుటుంబంలో చోటు చేసుకున్న పరిణామాలపై మోహన్‌బాబు స్పందించారు. మంగళవారం రాత్రి తన నివాసం వద్ద జరిగిన ఘటన అనంతరం మనోజ్‌ను ఉద్దేశించి ఆయన ఓ ఆడియో సందేశం విడుదల చేశాడు. 'మనోజ్ నువ్వు నా బిడ్డవి. లక్ష్మీప్రసన్న, విష్ణువర్ధన్‌బాబు, మనోజ్‌కుమార్ మిమ్మల్ని ఎలా పెంచానో తెలుసుకదా. అందరికంటే నిన్నే గారాబంగా పెంచాను. నీకే ఎక్కువ ఖర్చుపెట్టి చదివించాలని ప్రయత్నించాను. నువ్వు ఏది అడిగినా ఇచ్చా ను. నువ్వు ఈ రోజు నా గుండెల మీద తన్నావ్. నా మనసు ఆవేదనతో కుంగిపోతోంది. నా బిడ్డ నన్ను తాకలేదు. కొన్ని కారణాల వల్ల ఇద్దరం ఘర్షణ పడ్డాం. ప్రతి కుటుంబంలో ఘర్షణలు ఉంటాయి. జల్‌పల్లి ఇల్లు నా కష్టార్జితం.. నీకు సంబంధం లేదు. మంచు మనోజ్ మద్యానికి బానిసగా మారాడు. మద్యం మత్తులో ఎలాగో ప్రవర్తిస్తున్నాడు. ఇంట్లో పనిచేస్తున్న వారిపై దాడికి దిగడం మనోజ్‌కు సరికాదు. ఇక చాలు నా పరు వు ప్రఖ్యాతులు మంటగలిపావు. నన్ను ఎవరూ మోసగాడు అనలేదు. నీకు జన్మనివ్వడమే నేను చేసిన పాప మా. ఆస్తులు ముగ్గురికీ సమానంగా రాయాలా? వద్దా? అనేది నా ఇష్టం. ఆస్తులు ఇస్తానా.. లేదా.. దానధర్మాలు చేస్తానా? అనేది నా ఇష్టం. నా ఇంట్లో అడుగు పెట్టడా నికి నీకు అధికారం లేదు. మనోజ్ నీ వల్ల మీ అమ్మ ఆసుపత్రిలో చేరింది. భార్య మాటలు విని తాగుడుకు అలవాటు పడ్డావు. తప్పు చేయనని చెప్పి మళ్లీ ఇంట్లోకి వచ్చావు. ఇక చాలు.. ఇంతటితో గొడవకు ముగింపు పలుకుదాం' అని ఆడియో సందేశంలో పేర్కొన్నారు.

# తెలంగాణలో మార్పు బీజేపీకే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

ముద్రించాలన్న అంశంపై విద్యాశాఖ, విద్యాకమిషన్ భిన్నాభిప్రాయాలతో ముందుకెళ్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో 1-10 తరగతుల విద్యార్థుల కోసం ద్విభాషా పుస్తకాలను ముద్రిస్తున్న విషయం తెలిసిందే. ఒకే పుస్తకంలో కుడి వైపు పేజీని తెలుగులో, ఎడమ వైపు పేజీని ఇంగ్లిష్‌లో ముద్రిస్తున్నారు. ఈ విధానంతో నష్టం జరుగుతుందన్న భావనలో తెలంగాణ విద్యాకమిషన్ ఉంది. విద్యార్థులు ఇంగ్లిష్ భాషా నైపుణ్యాలను నేర్చుకోలేకపోతున్నారని, పుస్తకాలు తెలుగులో ఉండటమే ఇందు కు కారణమన్న అభిప్రాయానికి వచ్చింది. పుస్తకాలను ఇంగ్లిష్‌లోనే ముద్రించాలన్న భావనతో కమిషన్ ఉన్నట్టు తెలుస్తోంది.

### వచ్చే ఏడాదికి ద్విభాషా పుస్తకాలు..

కాగా వచ్చే విద్యాసంవత్సరానికి అవసరమైన పాఠ్యపుస్తకాల ముద్రణను విద్యాశాఖ ఇటీవలే ప్రారంభించింది. వచ్చే ఏడాదిలో ద్విభాషా పుస్తకాలను ముద్రించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణ సంస్థకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఒకవైపు పేజీలో తెలుగు, మరోవైపు పేజీలో ఇంగ్లిష్‌లో ఉండే పాఠ్యపుస్తకాలను ముద్రించనుంది. ద్విభాషా పాఠ్యపుస్తకాల వినియోగంపై ఇటీవలే విద్యాకమిషన్ రాష్ట్రవ్యాప్తంగా సర్వేను సైతం నిర్వహించింది. అయితే తెలుగు మీడియాన్ని పూర్తిగా ఎత్తివేసి, కేవలం ఇంగ్లిష్ మీడియంలోనే పుస్తకాలను ముద్రించాలనే నిర్ణయానికి విద్యా కమిషన్ రావడంపై తీవ్ర వ్యతిరేకత ఎదురైంది.


ఈక్రమంలోనే వచ్చే విద్యాసంవత్సరంలో పాఠ్యపుస్తకాలను తెలుగులోనూ ముద్రించేందుకు నిర్ణయించింది. మరోవైపు 2026 విద్యాసంవత్సరం నుంచి సిలబస్‌ను సైతం మార్పులు చేయనున్నట్లు కమిషన్ పేర్కొన్నది.

నూతన జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ), నేషనల్ కరికులం ఫ్రేమ్‌వర్క్ (ఎన్‌సీఎఫ్)లో భాగంగా పాఠ్యపుస్తకాల్లోని సిలబస్‌లో కొంతమేర మార్పులు చేయనున్నారు.

# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందని అధికారవర్గాలు తెలిపాయి. జైపూర్‌లోని బంధువుల వివాహ కార్యక్రమానికి కుటుంబసభ్యులతో కలిసి హాజరుకానున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం ఢిల్లీకి వెళ్లి అక్కడి నుంచి జైపూర్‌కు వెళ్తారు. సీఎం బంధు వుల వివాహానికి హాజరై తిరిగి ఢిల్లీకి చేరుకుంటారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున కేంద్ర మంత్రులు ఢిల్లీలో అందుబాటులో ఉంటారని, దీంతో పలువురు కేంద్ర మంత్రులను కలిసేందుకు అపాయింట్‌మెంట్ తీసుకున్న ట్లు సమాచారం. ఆయా శాఖల నుంచి వివి ధ పథకాలు, గ్రాంట్ల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు విడుదల చేయాలని కేంద్ర మంత్రులకు విజ్ఞప్తిచేసే అవకాశం ఉంది. ఇక మూడు రోజుల పర్యటనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ఏఐసీసీ పెద్దలను కలిసే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పీసీసీ కార్యవర్గ రూపకల్పనపై చర్చించే అవకాశం ఉందనీ అంటున్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి , పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ కూడా ఢిల్లీలో అందుబాటులో ఉంటారు. పార్టీకి విధేయులుగా ఉండే నేతలకు కార్యనిర్వాహక అధ్య క్షులు, సీనియర్ ఉపాధ్యక్షులు పదవులు ఇవ్వాలని భావిస్తున్నారు. ఇక పెండింగ్ పెడు తూ వస్తున్న మంత్రివర్గ విస్తరణపైనా ఈ నెలాఖరులో నిర్ణయం తీసుకుంటారని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సామాజిక సమీకరణాలు కుదరకపోవడం, మంత్రి పదవులకు ఎక్కువగా పోటీ ఉండటంతో ముం దుకుపోలేని పరిస్థితులు నెలకొన్నట్లుగా పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. నామినేటెడ్ పదవులు ఈ నెల 25 వరకు భర్తీ చేసేందుకు ఆశావాహుల పేర్లతో జాబితా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి గతంలో మొదటి విడతలో ఇచ్చిన నామినేటెడ్ పోస్టులు ఓ వర్గానికి అధికంగా ఇచ్చిన ట్లు విమర్శలు వెల్లువెత్తాయి, ఈసారి అలాం టి పరిస్థితులు ఎదురుకాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పార్టీకి విధేయులుగా పనిచేసినవారికి ఏఐసీసీ, పీసీసీ నుంచి హామీలు పొందిన నాయకుల ద్వారా భర్తీ చేయాలని భావిస్తున్నారు.



## విద్యార్థులను సీఎం పట్టించుకోవడం లేదు.. మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబర్ 10:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విగ్రహాల మీద ఉన్న ధ్యాస గురుకుల విద్యార్థుల మీద లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంపై ఉన్న శ్రద్ధ, పిల్లల భవిష్యత్తు మీద పెట్టడం లేదని దుయ్యబట్టారు. మంగళ వారం ఒక ప్రకటనలో పేర్కొంటూ రాష్ట్ర వ్యాప్తంగా కాకుండా కనీసం సొంత జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను సైతం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నాడని సీఎంపై ఆయన మండిపడ్డారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. తాజాగా వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన బాలికల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ జరిగి 15 మంది ఆసుపత్రి పాలయ్యారని పేర్కొన్నారు. సీఎం సొంత జిల్లాలోనే పరిస్థితి ఇలా ఉంటే, రాష్ట్రవ్యాప్తంగా ఇంకెంత దారుణ పరిస్థితులు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని అన్నారు. రాష్ట్రంలో వరుస ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నా, విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడక పోవడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలే అయ్యాయని ఎద్దేవా చేశారు. మాటలే తప్ప చేతలు లేని ముఖ్యమంత్రి నిర్లక్ష్య తీరుతో ఇంకెంత మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కావాలి, ఇంకెందరు ప్రాణాలు కోల్పోతారోనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# 300 ఇంటర్ కాలేజీలకు అనుమతి లేదు

### ప్రతీ ఏటా చివరివరకు వేచిచూసి పర్మిషన్

**హైదరాబాద్, డిసెంబర్ 10 :** రాష్ట్రంలో మిక్స్‌డ్ ఆక్యుపెన్సీ భవనాల్లో కొనసాగుతున్న అనుబంధ.. గుర్తింపు గడువు ముగిసిన ప్రైవేట్, కార్పొరేట్ ఇంటర్ కళాశాలలు రాష్ట్రంలో దాదాపు 300 వరకు ఉన్నా యి. వీటిలో సుమారుగా 60 వేల నుంచి లక్ష మందివరకు విద్యార్థులు చదువుతున్నారు. వీటికి ప్రభుత్వం గతంలో రెండేళ్ల పాటు ప్రత్యేక అనుమతిని ఇచ్చింది. అయితే ఆయా కాలే జీలకు ఇచ్చిన గడువు 2023-24 విద్యాసంవత్సరంతో ముగిసిపోయింది. అటు ఇంటర్ ప్రైవేట్ కాలేజీలది.. ఇటు ప్రభుత్వానిది ఎప్పుడూ ఇదే తీరు. అనుమతుల విషయంలో ముందస్తుగానే ఓ నిర్ణయాన్ని ప్రకటించకుండా ప్రభుత్వానిది చివరివరకు నాన్చుడు ధోరణి. చివరి వరకు వేచిచూసి అప్పుడు మిక్స్‌డ్ ఆక్యుపెన్సీ విషయంలో నిర్ణయాలు తీసుకుంటున్నారనే విమర్శలున్నాయి. విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా అనుమతులివ్వాలని కొన్నేళ్లుగా కాలేజీ యాజమాన్యాలు కోరడం షరామామూలయింది. ప్రభుత్వం కూడా ఈ విష యంలో ఒకట్రెండేళ్లకు మినహాయింపునిస్తూ వస్తోంది. రాష్ట్రంలో మిక్స్‌డ్ ఆక్యుపెన్సీ భవనాల్లో కొనసాగుతున్న అనుబంధ.. గుర్తింపు గడువు ముగిసిన ప్రైవేట్, కార్పొరేట్ ఇంటర్ కళాశాలలు రాష్ట్రంలో దాదాపు 300 వరకు ఉన్నా యి. వీటిలో సుమారుగా 60 వేల నుంచి లక్ష మందివరకు విద్యార్థులు చదువుతున్నారు. ఈ మిక్స్‌డ్ ఆక్యుపెన్సీ భవనాల్లో కొనసాగుతున్న ఇంటర్ కళాశాలలకు ప్రభుత్వం గతంలో రెండేళ్ల పాటు ప్రత్యేక అనుమతిని ఇచ్చింది. అయితే ఆయా కాలేజీలకు ఇచ్చిన గడువు 2023 విద్యాసం వత్సరంతో ముగిసిపోయింది. ఈ విద్యాసంవత్సరానికి అనుమతిలేదు. జూన్ నుంచి విద్యాసంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు కావొస్తున్నా అనుమతి విషయంలో విద్యాశాఖ నిర్ణయం తీసుకోలేదు. మార్చిలో ఇంటర్ వార్షిక పరీక్షలు జరగనున్నాయి. అనుమతులుంటేనే విద్యార్థులకు పరీక్షలు రాసే వీలుంది. ఇంతవరకూ గుర్తింపు విషయంలో విద్యాశాఖ నిర్ణయం తీసుకోకపోవడంతో విద్యా ర్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారనుంది.

### ఫెనాల్టీతో అవకాశం?

రెండేళ్ల క్రితం ఈ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని రెండేళ్లపాటు ప్రత్యేక గుర్తింపును ఇంటర్ బోర్డు ఇచ్చింది. కానీ, గతేడాది ఆ కాలేజీల్లో ఫస్టియర్‌లో చేరే విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి మాత్రం అండర్ టేకింగ్ (డిక్లరేషన్) లెటర్‌ను తీసుకోవాలని కాలేజీలకు ఆదేశాలిచ్చింది.



## మానవ హక్కుల విలువలను విస్తరింప చేయాలి

### నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్

మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి చేసిన టీం సభ్యులు

తొర్రూరు, డిసెంబర్ 10 వాయిస్ టుడే : నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా, డిసెంబర్ 10 ప్రపంచ మానవ హక్కుల దినోత్సవంను జాతీయ అధ్యక్షుడు మంగళపెల్లి హుస్సేన్ కేక్ కట్ చేసి మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ, మానవ హక్కుల కులాల కతీతంగా మతాలకతీతంగా ఉంటాయని భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు ప్రతి ఒక వ్యక్తి మనుగడకు అభివృద్ధికి దోహదపడుతున్నాయని హక్కులతోపాటు విధులు బాధ్యతలను గుర్తు చేసుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రజలకు కమిటీ సభ్యులకు గుర్తు చేశారు, ప్రపంచ శాంతి కోసం ఐక్యరాజ్యసమితిలో చేస్తున్న సూచనలు ప్రకటనలు భవిష్యత్తును దుష్టిని పెట్టుకొని ప్రపంచ దేశాల మధ్య స్నేహ సంబంధాలను ఏర్పర్చుకోవడం అవసరమని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, గైడెన్స్ అడ్వైజర్ బి కే వీరయ్య,ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ,చందు కుమార్,కవిత,మహబూబాబాద్ జిల్లా పాక ధర్మేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.



## చలో బస్సు భవన్ జయప్రదం చేయండి

తొర్రూరు, డిసెంబర్ 10 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా రవాణాలో ఉన్న బస్సుల సంఖ్యలు పెంచాలని డిమాండ్ తో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 11 ఛలో బస్సు భవన్ జయప్రదం చేయాలని ఆ పార్టీ మహబూబాబాద్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న కోరారు. మంగళవారం తొర్రూర్ లోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రకరకాల పేరుతో 3000 బస్సుల తగ్గించారని అన్నారు. సహజంగానే పెరిగిన రద్దీ ఉన్న రూట్స్ లో ఉన్న బస్సులు సరిపోవటం లేదంటే వాటిలో కొన్నింటిని తగ్గించి పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. అదనంగా యుద్ధ ప్రాతిపదికన నూతన బస్సులను ప్రవేశపెట్టి ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు చదువుల కోసం వస్తున్న విద్యార్థులకు, వివిధ పనుల కోసం వస్తున్న పేద సామాన్య మధ్యతరగతి ప్రజానీకానికి బస్సులు లేక అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి మహిళల ఉచిత బస్సు ప్రయాణంలో ప్రయాణికుల కు ఎదురవుతున్న సమస్యలను తొలగించడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. బస్సుల సంఖ్య పెంచాలని ఇప్పటికే రాష్ట్ర వ్యాపితంగా అనేక డిపోల ముందు ధర్నాలు నిర్వహించిన ప్రభుత్వం లో చలనం లేని కారణంగా డిసెంబర్ 11న బస్సు భవన్ ముందు ధర్నా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు,ఊడుగుల రాములు సెగ్గం యాకయ్య,మండల నాయకులు బూర్గుల మోష , బంగారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రిపోర్టర్ కుటుంబన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 10: వరంగల్ తూర్పు లోని వరంగల్ రాజ్ న్యూస్ రిపోర్టర్ మట్ట దుర్గ ప్రసాద్ తండ్రి మట్ట కనకారావు మంగళవారం నాడు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు వారి నివాసనీకి వెళ్లి కనకారావు పార్థివదేహానికి పూలమాలవేసి తన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా వారికీ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. వారి కుటుంబానికి కొండా దంపతుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని అయన భరోసనిచ్చారు.

## ఈ.వీ.ఏం.గోదాం ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 10 : మంగళవారం స్థానిక ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోదాం ను పరిశీలించారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రపంచ వేదికపై ప్రసంగించాలి

### కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ డిసెంబర్ 10(వాయిస్ టుడే) ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రపంచ వేదికపై తమ ఉపన్యాసాలను ఇవ్వాలని, ఆ దిశగా ప్రయత్నాలు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను టి.ఈ.డి స్టూడెంట్స్ టాక్ కార్యక్రమానికి పంపేందుకుగాను జిల్లా విద్యాశాఖ, పారమిత విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎంపిక కార్యక్రమం మంగళవారం పద్మనగర్ లోని పారమిత పాఠశాలలో జరిగింది. జిల్లాలోని 176 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 345 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా 40 మంది ఎంపికై శిక్షణ పూర్తి చేసుకు న్నారు. వారి నుండి ఇద్దరిని ఎంపిక చేసి ప్రపంచస్థాయి టెడ్ ఎడ్ ఉపన్యాసానికి పంపించనున్నారు. ఎంపికకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఈ శిక్షణ ప్రభుత్వ విద్యార్థులకు భవిష్యత్తులో మంచి మార్గం చూపుతుందన్నారు. ఉపాధి, ఉద్యోగ సాధనకు భావవ్యక్తీకరణ చాలా ముఖ్యమని అన్నారు. టెడ్ వేదికపై కరీంనగర్ ప్రభుత్వ విద్యార్థి సత్తా చాటి జిల్లాలోని 57 వేలా మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. తద్వారా భవిష్యత్తులో జరగబోయే పోటీలకు మరింతమంది ముందుకు వస్తారని సూచించారు. గత ఆరు సంవత్సరాలుగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివి ఆపేసిన విద్యార్థులందరికీ పరీక్ష రాయించామని తెలిపారు. అందులో 80 శాతం మంది ఉత్తీర్ణత సాధించి ఉన్నత విద్య అభ్యసిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఉపన్యాసాలను విని వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, పారమిత విద్యాసంస్థల చైర్మన్ ప్రసాదరావు, గంగాధర మండల విద్యాధికారి ప్రభాకర్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.



## బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ముసుగులు తొలగించండి

### మహనీయుల విగ్రహాలపై ఉన్న ముసుగులు తొలగించాలని తిమ్మాపూర్ మండల జేఏసీ నాయకుల డిమాండ్

### ఎమ్మార్వోకు, జిల్లా కలెక్టర్ కు వినతి

కరీంనగర్ డిసెంబర్ 10(వాయిస్ టుడే)తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ముందు గత రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబుజగ్జీవన్ రాం విగ్రహాలపై ఉన్నటువంటి ముసుగులను వెంటనే తొలగించాలని తిమ్మాపూర్ మండల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు . ఈ మేరకు తిమ్మాపూర్ మండల ఎమ్మార్వోకు, ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు తిమ్మాపూర్ జేఏసి నాయకులు పిర్యాదు చేసారు. గత రెండేళ్ల క్రితం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విగ్రహాలను ఆవిష్కరించకుండా ముసుగులు వేసి ఉంచారని, దాదాపు రెండు సంవత్సరాలు గడిచిపోయిన ముసుగులు తొలగించని పరిస్థితి ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య ఏర్పడిన కొన్ని అనివార్య కారణాల వల్ల వచ్చిన సమాచారం లోపం తో మహనీయుల విగ్రహాలు ఆవిష్కరణ కు నోచుకోవడం లేదని పిర్యాదులో పేర్కొన్నారు. ఇట్టి విషయం పై గత ప్రభుత్వంలో ఉన్న మంత్రి, ఎమ్మెల్యే,సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళినప్పటికి ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేసారు.మహనీయుల విగ్రహాలను నెలకోల్పినప్పటికి వాటిని ఆవిష్కరించకుండా సంబంధిత అధికారులు ఒక విధంగా ప్రజాస్వామ్య వాదుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ఆవిష్కరణకు నోచుకోకుండా ఉండటం తో ముసుగులను తొలగించాలని నిరసనలు చేస్తే, నిరసనకారులను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని,బందోబస్తు పెట్టి మరి ముసుగులు తొలగించకుండా చేస్తున్నారన్నారు. దేశ ప్రజలందరూ తమ ఆరాధ్య దైవంగా భావించే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకున్న ముసుగులను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు కోరారు. ఇట్టి కార్యక్రమంలో జేఏసి కన్వీనర్ లు మాతంగి శంకర్, దుండ్ర రాజయ్య,బోయిని తిరుపతి, వంతడుపుల సంపత్, అంబాల సతీష్, పార్నాంది జలపతి, తీన్మార్ మల్లన్న కమిటీ సభ్యులు అఖిల్ పాషా, ఖమ్మం కృష్ణ పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం బిఎంఎస్ నిరంతర పోరాటం

### బి ఎం ఎస్ విజయగాథ కరపత్రం

### ఆవిష్కరణలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్




కరీంనగర్ డిసెంబర్ 10(వాయిస్ టుడే)దేశంలోని అన్ని వర్గాల కార్మికుల సంక్షేమం, అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం బిఎంఎస్ 70 ఏళ్లుగా నిరంతర కృషి చేస్తుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ తెలిపారు. మంగళవారం రోజున కరీంనగర్ లో భారతీయ మజ్దూర్ సంఘ్ 70 సం,,ల లో సాధించిన విజయాలను, కార్మికుల అభివృద్ధి కోసం బి ఎం ఎస్ చేసిన పోరాటాల కృషిని తెలియజేసే కరపత్రం ను భారత్ మజ్దూర్ సంఘ్ నేతలు కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో కార్మికులదే కీలక పాత్ర అన్నారు. బి.ఎం.ఎస్ చేసిన సైద్ధాంతిక పోరాటాల ద్వారానే కార్మికులంతా బి ఎం ఎస్ ను ఆదరించినారన్నారు. కార్మికుల ఆదరణతో 1989 నుండి కేంద్ర ప్రభుత్వాలు బి ఎం ఎస్ ని దేశంలో నే అతి పెద్ద కార్మిక సంఘం గా గుర్తించిందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో కూడా బిఎంఎస్ కు ఎంతో గుర్తింపు ఉందన్నారు. బి ఎం ఎస్ ఫౌండర్ దత్తోపంత్ తేన్గడి సంస్థ కోసం ఆయన చేసిన విశేష కృషి, భావితరాల కోసం చూపిన మార్గం తో నేడు బిఎంఎస్ తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు. ప్రపంచంలో రాజకీయాలకు అతీతంగా నడుస్తున్న ఏకైక కార్మిక సంఘం భారతీయ మజ్దూర్ సంఘ్ అని, ఇది బిఎంఎస్ కు దక్కిన గొప్ప గౌరవం లాంటిదన్నారు. జి-20 సదస్సులో భాగంగాఎల్-20 కి అధ్యక్షత వహిస్తున్నది బి.ఎం.ఎస్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పసుల శ్రవణ్, తొర్తి శ్రీనివాస్, కార్యకర్తలు శంకర్, శివ, కమలమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నేతలు

భీమదేవరపల్లి వాయిస్ టుడే డిసెంబర్ 10: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద గత ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ తల్లి చిత్రపటానికి బీఆర్ఎస్ నేతలు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ జెడ్పిటిసి సభ్యుడు వంగ రవీందర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాలను ఆదుకున్నదని అన్నారు. మాయమాటలు చెప్పి, అమలు కానీ హామీలన్నీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన ఆరోపించారు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని లేకుంటే ప్రజా ఉద్యమాలు తప్పని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మండల సురేందర్, జక్కుల అనిత, మాడుగుల అశోకు, మాడిశెట్టి కుమార్ స్వామి గుడి కందుల రాజు, కండి చిరంజీవి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల బలుపేతానికి కృషి

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

### టీఎన్జీవోలో ఫంక్షన్ హాల్ లో నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణి చేసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



కరీంనగర్ డిసెంబర్ 10(వాయిస్ టుడే)పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని పోటీ పరీక్షలకు ఉపయోగపడే క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ స్టడీ మెటిరియల్ ను ఉచిత పంపిణీ చేస్తున్నామని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు.. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో 600 మందికి యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ను అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు బాసటగా నిలిచేందుకే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని. గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు..తన రెండు నెలల పర్యటనలో అలా గ్రంథాలయాలకు వెళ్లడం జరిగిందని.. చాలాచోట్ల మౌలిక సదుపాయాలు ఇబ్బందులు పడుతున్నారని.. కొన్నిచోట్ల దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రాలకు వచ్చి చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజనము లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని... తన సొంత నిధులతో చాలాచోట్ల భోజన ఏర్పాట్లతో పాటు , చేర్ ప్యాడ్స్, వాటర్ కూలర్స్ , సింటెక్ ట్యాంకులు, కొన్నిచోట్ల అదనపు తరగతి గదులకు రేకులు వేయించానని గుర్తు చేశారు.. నిరుద్యోగ నిర్మూలనకు పాటుపడతాననిప్రతి ఒక్క పట్టభద్రుడు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు... కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని.. రానున్న రోజుల్లో అన్ని లైబ్రరీలో ప్రభుత్వం తరపున ఉచిత మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.. ఈ కార్యక్రమంలో బుర్ర మధుసూదన్ రెడ్డి, చందు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# నా పుట్టుక తెలియదు - మరణం ఎప్పుడో తెలియదు - కానీ నా బతుకంతా ప్రజల ఆకలి తీర్చడం కోసమే

**ప్రజా వీరుడు" పండగ సాయన్న ముదిరాజ్**

**చరిత్ర పుటల్లో చేరని బహుజన బిడ్డ**

**జానపద పల్లెగుండె ల్లో ఆటై..పాటై తీరు**

**జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్**



కామారెడ్డి వాస్ టుడే డిసెంబర్ 10 : నా పుట్టుక తెలియదు మరణం ఎప్పుడో తెలియదు- కానీ నా బతుకంతా ప్రజల ఆకలి తీర్చడం కోసమే నా పోరాటం"అంటూ సామాన్య జనులకు కోసం జీవితాంతం పోరాటం చేసిన తెలంగాణ రాబిన్ హుడ్ పండగ సాయన్న ముదిరాజ్ అని జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ అన్నారు.

అరాచక పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించి..పేద ప్రజల కోసం జీవితాంతం ఉద్యమం చేసిన"తెలంగాణ రాబిన్ హుడ్" పండగ సాయన్న ముదిరాజ్ అని కొనియాడారు.

కామారెడ్డి జిల్లాలో ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ 134 వ వర్ధంతి ఘనంగా నివాళులుఅర్పించిన కామారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్. ఈ సందర్భంగా తెలంగాణముదిరాజ్ మహాసభ ఆధ్వర్యం లో పండుగసాయన్న ముదిరాజ్ వర్ధంతిని పురస్కరిం చుకొని జిల్లా అధ్యక్షులు డాక్టర్. బట్టు.విఠల్, ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజా వీరుడు తెలంగాణ రాబిన్ హుడ్,ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రం,కోసం పోరాడిన మహా యోధుడు..పండగ సాయన్న ముదిరాజ్ అని కొనియాడారు పెత్తందారి వ్యవస్థపై భూస్వామ్య వ్యవస్థ పై రాజీలేని పోరాటం చేసిన ధీరుడు... బహుజన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన సూర్యుడు పండగ సాయన్న ముదిరాజ్ అని శ్లాఘించారు. ఉదయించే సూర్యుడిని సైతం నిలువరించే శక్తిని కల్గిన బాహుబలి పండగ సాయన్న ముదిరాజ్ అని అన్నారు.సమాజం లోని ప్రజల ధీన స్థితిగతులను అధ్యయనం చేసిన సామాజిక వేత్తగా.. యువతరానికి చేగువేరై"ఆశాజ్యోతి గా నిలచాడన్నారు. అణగారిన వర్గాలకు అండగా నిలుచిన దార్శనికుడు... నిజాం సర్కారు అరాచక పాలనకు.. వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరుడు పండగ సాయన్నముదిరాజ్లిఅని ఆయన పీడిత ప్రజల పక్షాన నిలిచినా ఆ వర్గాల కు అండగా ఉంటూ పోరాటం చేసిన ప్రజా వీరుడు" పండుగ సాయన్న ముదిరాజ్ అని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు ధైర్యాన్నిస్తూ" కంచంలో 'అన్న%శీ%'మై గుండెలో ధైర్యమే అందరినోట "అన్న"గా జగపతికెక్కిన ప్రజా వీరుడు పండగ సాయన్న ముదిరాజ్ గా ఖ్యాతి నొందాడు ప్రజల నోట పాటగా ఆటగా నిలిచిన పల్లె పల్లెల్లో జానపద పదమైయాడు తెలంగాణ ప్రజల గుండె చప్పుడుగా నిలిచాడని ఆయన వివరించారు.

సకల సంపద కలిగిన వాన్ని కొట్టి ఆకలితో అలమటిం చే జనానికి అన్నం పంచిపెట్టి... వారికి తోబుట్టువుగా నిలిచిన అన్నగా ఖ్యాతిని ఆర్జించిన పండగ సాయన్న ముదిరాజ్ అని వివరించారు. పాలమూరు. ప్రాంత ప్రజలతో ఆత్మీయ బిడ్డాయే పండుగ సాయన్న ముదిరాజ్ అని కొనియాడారు. జోహార్...జోహార్ పండుగ సాయన్న ముదిరాజ్ అని నినదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్. భట్టు.విఠల్ ముదిరాజ్ ఉపాధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి కొరివి నరసింహులు బీబీపేట మండల చెందినతూర్పు రాజు ముదిరాజ్, రఘురామయ్య ముదిరాజ్.కొరివి.నర్సింలు ముదిరాజ్ జి.లింగమేశ్వర్ ముదిరాజ్, డి.సాయికుమార్ ముదిరాజ్ .తెలంగాణ ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు స్వామి ముదిరాజ్,శ్రీనివాస్ ముదిరాజ్,లక్ష్మణ్ ముదిరాజ్,శివ ముదిరాజ్, సాయిబాబా ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై స్పందించండి....!

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ సభ్యుడు నారాయణరావు పటేల్ కు వినతి



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 10: నిర్మల్ జిల్లా బైంసా పట్టణ కేంద్రంలోని మాజీ శాసనసభ్యుడు నారాయణ రావు పటేల్ స్వగృహం నందు లోకేశ్వర్ మండలానికి చెందిన పలువురు నాయకులు పలు సమస్యలను ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ సభ్యుని దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది అందులో భాగంగా లోకేశ్వరం మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ వద్ద ఉన్న స్మశాన వాటిక పై బర్నింగ్ పాయింట్ ఏర్పాటు చేయాలని అలాగే పెద్దమ్మ తల్లి ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని లోకేశ్వరం మండల కేంద్రంలోని మల్లన్న దేవాలయం నిర్మాణం కోసం సిసి రోడ్ నిర్మాణాలపై పనులు చేపట్టాలని కోరారు అందుకు నారాయణరావు పటేల్ స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను పంపుతామని హామీ ఇవ్వడం జరిగిందని మండల నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి నాయకులు లక్ష్మణరావు. రసూల్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మనసురాబాద్ అయ్యప్ప ఆలయంలో చోరీ

ఎల్బీనగర్ డిసెంబర్ 10 (వాయిస్ టుడే) మన్సూరాబాద్ డివిజన్ లోని పవిత్రమైన అయ్యప్ప దేవాలయంలో దొంగల ముఠా దొంగతనానికి పాల్పడ్డారు. అయ్యప్ప దేవాలయంలోకి ప్రవేశించి సీ.సీ కెమెరాలుకు తన ఆనవాళ్లు తన ముఖచిత్రం కనపడకుండా మాస్కు,చేతులకు గ్లౌస్ ధరించి ఆలయంలోకి ప్రవేశించి సుమారు రాత్రి 12 గంటల సమయం నుండి రెండు గంటల వరకు గుడిలోనే ఉండి దొంగతనానికి పాల్పడినట్లు అనుమానం వ్యక్తం చేశారు, ఆలయ నిర్వాహకులు సమాచారం ఇవ్వడంతో స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి చంపాపేట్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి స్పందించి అక్కడికి చేరుకొని సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారాన్ని అందజేశారు. దొంగల గుడిలోనికి వెనకాల నుంచి ప్రవేశించారని గుర్తించారు, హుండీలోని డబ్బులను దొంగిలించాలని ప్రయత్నించినట్లు (పోలీస్ క్లూస్ టీం) వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా ఎల్బీనగర్ డి సి పి ప్రవీణ్ కుమార్ సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమాచారం అందించారు, అడిషనల్ ఏసిపి కోటేశ్వరరావు, ఎల్బీనగర్ సి.ఐ, ఎస్ ఐ లు కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసనగా బంగ్లాదేశ్ జాతీయ పథకాలు ధ్వంసం

మెట్పల్లి: జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలోని శాస్త్రి చౌరస్తా వద్ద బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసనగా బంగ్లాదేశ్ జాతీయ పథకాలు ధ్వంసం కార్యక్రమం జరిగింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం హిందువులను ఊచకోత కు మద్దతిస్తూ హిందువులపై దాడులు చేయిస్తూ అరాచకాలు చేస్తున్నదని బంగ్లాదేశ్లో జరుగుతున్న హిందువుల పై దాడులను ఖండిస్తున్నామని అలాగే పార్టీలకు అతీతంగా మన హిందువులపై దాడిని పార్టీలకు అతీతంగా ఖండించాలని హిందువులంతా ఏకమై ముక్తకంఠంతో బంగ్లాదేశ్లో హిందువులపై అరాచక దాడులు జరుగుతున్న దాడులపై ప్రతి గ్రామంలో నిరసన వ్యక్తం చేయాలని ఈ నిరసనలు బంగ్లాదేశ్ ప్రభుత్వానికి సెగ తలగాలని అన్నారు. టేక్ టమోటా కచ్చా హే బంగ్లాదేశ్ లుచ్చా ఏక్ టమాట కచ్చా హైబంగ్లా ప్రధాని మమ్మద్ హుస్సేన్ లుచ్చా అంటూ నినాదాలు ఇస్తూ పెద్ద సంఖ్యలో హిందువులు మరియు భజరంగ్దళ్ కార్యకర్తలు విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు హిందూ జాగృతి కన్వీనర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోహర్ తుకారం, గుంటుక గంగాధర్ ,గట్టడి విజయ్, ఇల్లెందుల కృష్ణమాచారి ,గుంటుక సదాశివ్ ,కొల్లెం శ్రీనివాస్, బెజ్జారపు మురళి, తోకల సత్యనారాయణ , మాధవన్, నిర్మల్ శ్రీనివాస్, వినయ్, వంశీ పాల్గొన్నారు.

## పండుగ సాయన్నకు ఘన నివాళి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా డిసెంబర్ 10 పాలమూరు బీ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళి అర్పించడం జరిగింది తెలంగాణ రాబిన్ ఫుడ్ బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి పేదల పక్షపాతి భూస్వాముల పెత్తందారులు వర్గాల ద్వారా దోచి అంతా పేదవారికి పంచిపెట్టిన విప్లవ యోధుడు పండుగ సాయన్న అని కొని ఆడారు ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఎంపీ ప్రవీణ్ కుమార్, ప్రగతిశీల ప్రజా ఫ్రంట్ నాయకులు రవి కిరణ్, రియాజుద్దీన్. పాలమూరు పూలే అంబేద్కర్ జాతర అధ్యక్ష కార్యదర్శులు బోయపల్లి నరసింహ మామిడి సామ్యూల్, లేబర్ సంఘం అధ్యక్షులు గడ్డమీద గోపాలకృష్ణ ,బొర్రాసురేష్ కుమార్, బహుజన మహనీయుల శోభాయాత్ర అధ్యక్షుడు పాతూరు రమేష్, దినేష్ కుమార్, విజయ్ కుమార్, వెంకట్ రాములు శ్రీకాంత్ ముదిరాజ్ సేవలాల్ సంఘ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ నాయక్, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన మిర్యాలగూడ నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకులు



మిర్యాలగూడ డిసెంబర్ 10 (వాయిస్ టుడే): కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహానికి నిరసనగా ఈరోజు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాజా మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు పిలుపు మేరకు మిర్యాలగూడ టౌన్ రెడ్డికాలనీ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు ఈ సందర్భంగా మిర్యాలగూడ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి అని తన మోసపూరిత హామీలతో అధికారం లోకి వచ్చాక కూడా తన ప్రవర్తన మారటం లేదు అని మండిపడ్డారు. నాడు సోనియా గాంధీని బలి దేవత అని నేడు సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు చేయడానికి సిగ్గు అనిపిస్తలేదా అని ప్రశ్నించారు? తెలంగాణ తల్లి విగ్రహం లోని బతుకమ్మను తొలగించి యావత్ తెలంగాణ మహిళల మనోభావాలను దెబ్బతీస్తూ,మహిళాభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం మా ప్రభుత్వం అనడానికి నీకు నోరేలా వచ్చింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకో వాటిని మార్చి చరిత్ర ని మార్చాలనుకోవటం నీ మూర?త్వం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో డి సి ఎమ్ ఎస్ నల్లగొండ జిల్లా వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నాయకులు యడవెల్లి శ్రీనివాస రెడ్డి(ర్యాంబో ), ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, తాజా మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, మాజీ ఎంపిపి ధనావత్ బాలాజీ నాయక్, మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య,మట్టపల్లి సైదులు యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్, మాజీ రైతు బంధు జిల్లా కమిటీ మెంబర్ చౌగాని బిక్షం గౌడ్, సీనియర్ నాయకులు కరీం,మహిళా నాయకులు కోదాటి రమా, పేరుమళ్ళధనమ్మ, యర్రమళ్ళ దినేష్, లింగంపల్లి చిరంజీవి, శ్రీను,నల్లగ0తుల నాగభూషణం, పార్టీ నాయకులు , సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యంలో మానవ హక్కులు కాపాడదాం..!

### హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి శంకర్

పెద్దపెల్లి జిల్లా: డిసెంబర్ 10 (వాయిస్ టుడే) గోదావరిఖని: సమాజంలో ప్రజాస్వామిక వాతావరణం ప్రోత్సహిస్తేనే మానవ హక్కుల నిలబడతాయి. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి శంకర్ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ను పురస్కరించుకొని ఈరోజు స్థానిక మార్కండేయ కాలనీలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో .మన హక్కులు- మన భవిష్యత్తు. అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఈదునూరిశంకర్ మాట్లాడుతూ...... మనిషి మనిషిగా జీవించడానికి హక్కులు అత్యవసరం దేశంలో అనాదిగా కులం, అంటరానితనం, పేదరికం వలన మానవ హక్కులు మనుషులపై వివక్ష చూపడం దేశంలో నేటికీ కొనసాగడం బాధాకరం కులం పేరుతో మానవ హక్కుల ఉల్లంఘన ఎక్కువగా ఇప్పటికీ కొనసాగుతున్నాయి సమాజంలో ప్రజాస్వామ్యక వాతావరణం ప్రోత్సహించాలి అప్పుడే మానవ హక్కులు కాపాడబడుతాయి అప్పుడే ప్రజలు ఆత్మగౌరవంతో జీవించగలరు అన్నారు మానవ హక్కుల కల్పనకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశంలో ఛాంపియన్ గా నిలిచారని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి ఇబ్రహీం, ఎల్ల బోయిన మల్లికార్జున్, బుద్దే గోవర్ధన్, ప్రముఖ న్యాయవాది దూడపాక లింగస్వామి, అవినాష్, రమేష్, యు.సురేష్ పాల్గొన్నారు



## జగిత్యాలలో కన్న కొడుకుల కర్కశత్వం..

### కన్న తల్లిని తిరిగి మళ్లీ స్మశానంలో వదిలి వెళ్ళిన వైనం...

కన్న కొడుకులు పట్టించుకోకపోవడంతో స్మశానమే ఆ పండుటాకుకు ఆశ్రయంగా మారింది. తల్లిని ఇంట్లో ఉంచుకోలేని కొడుకే స్వయంగా తల్లిని రెండోసారి స్మశానంలో వదిలి వెళ్లిన ఘటన జగిత్యాలలో చోటుచేసుకుంది. పట్టణంలోని చిలుక వాడకు చెందిన రాజవ్వ కుమారుడు శ్రీనివాస్ మళ్ళీ వస్తానని చెప్పి మోతే స్మశాన వాటికలోని ఓ రూమ్ లో కన్న తల్లిని వదిలిపెట్టి వెళ్ళాడు. చనిపోయిన తమ బంధువుల మూడు రోజుల కార్యం కోసం స్మశాన వాటికకు వెళ్ళిన ఓ మహిళకు గదిలో నుండి వృద్ధురాలి మాటలు వినిపించాయి. వెంటనే వెళ్లి చూడగా కదలలేని స్థితిలో ఉన్న వృద్ధురాలు కనబడింది. ఎందుకు ఇక్కడ ఉన్నావని ఆరా తీయగా తన కొడుకు శీను ఇక్కడ వదిలిపెట్టి వెళ్ళాడని తనను ఉంచడానికి ఎక్కడైనా గది చూసి వస్తానని వదిలి వెళ్ళినట్లు తెలిపింది.

కొంచెం అన్నం పెట్టండి.. చీరే ఉంటే ఇవ్వండి అంటూ వృద్ధురాలు మాట్లాడిన మాటలు" అక్కడ ఉన్న వారి హృదయాలను కరిగించాయి. తమతో రావాలని ఆసుపత్రిలో వైద్యం చేయించి మరోచోట ఉంచుతామని మహిళలు అడగగా తన కొడుకు వచ్చి తీసుకువెళ్తాడని వృద్దురాలు రాజవ్వ అమాయకంగా బదులిచ్చింది. అయితే తనకు రాత్రి నిద్ర పట్టడం లేదని దయ్యాలు పిలుస్తున్నాయని భయంగా ఉందని రాజవ్వ ఆవేదన వ్యక్తం చేసింది. 12 రోజుల క్రితమే కొడుకుకి కౌన్సిలింగ్ అయినా మళ్ళీ స్మశానానికే అయితే 12 రోజుల క్రితం వృద్ధురాలు రాజవ్వ స్మశానంలో ఉంటుందన్న విషయం తెలుసుకొని జిల్లా సంక్షేమ అధికారి నరేష్ ఆస్పత్రిలో చికిత్స చేయించి అనంతరం సఖి కేంద్రానికి తరలించారు. ఆ తర్వాత రాజవ్వ కొడుకులకు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించగా ఇంటికి తీసుకెళ్లారు. అయితే మళ్లీ వృద్ధురాలిని తిరిగి స్మశానంలో వదిలిపెట్టడంతో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తుంది. రాజవ్వ కొడుకుల పై వయో వృద్ధుల సంరక్షణ చట్టం కింద కఠినంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆపద సమయంలో రక్తదానం చేయడం అభినందనీయం: జిల్లా కలెక్టర్



కామారెడ్డి వాచ్ టుడే డిసెంబర్ 10 : మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా ట్రెజరీ శాఖ అధికారులు, సిబ్బంది రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆపద సమయంలో మరొకరికి రక్తం అవసరమని, అలాంటి రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదానం చేసినవారవుతారని అన్నారు. ఇలాంటి శిబిరాలను నిర్వహించాలని కలెక్టర్ కోరారు. జిల్లా కోశాధికారి కార్యాలయం సిబ్బంది రక్తదానం చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమఎలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఏం.రాజన్న, జిల్లా కోశాధికారి వెంకటేశ్వర్లు, టీ.ఎన్.జి.ఒ. అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఎస్.టీ.ఒ. సాయిరెడ్డి, రెడ్ క్రాస్ ప్రతినిధులు డాక్టర్ దేవేందర్, డాక్టర్ పి.వి.నరసింహం, ట్రెజరీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 11 డిసెంబరు 2024



## డిసెంబర్ 26 నుంచి నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు

భద్రాచలం, డిసెంబర్ 10 (వాయిస్ టుడే): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం భద్రాచలం లో గత మూడు దశాబ్దాలుగా అత్యంత ప్రతిష్టాకరంగా నిర్వహిస్తున్న 29వ. నెహ్రూ కప్ అంతరాష్ట్ర క్రికెట్ పోటీలు డిసెంబర్ 26 నుంచి జనవరి 5వ వరకు నిర్వహిస్తున్నట్లు నెహ్రూ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, వాతాడి దుర్గా అశోక్ లు తెలిపారు. భద్రాచలం జూనియర్ కళాశాల గ్రౌండ్ లో 11 రోజుల పాటు జరగనున్న నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ జయప్రదం కు అందరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో నెహ్రూ కప్ షెడ్యూల్ ని విడుదల చేసారు.

టోర్నమెంట్లో విజేతకు రూ.50,000 వేలు, ట్రోఫీ, రన్నర్స్ కు రూ.30,000 వేలు, ట్రోఫీ బహుమతి గా. ఇవ్వనున్నట్లు తెలిపారు. వీటితో పాటు టోర్నమెంట్లో ప్రతిభ చాటిన వారికి బెస్ట్ బ్యాట్స్ మాన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ తదితర అవార్డ్స్ ఇవ్వనున్నట్లు బాలయోగి, దుర్గా అశోక్ తెలిపారు. టోర్నమెంట్ లో ప్రతిభ కనబరిచిన క్రికెటర్లు కు వ్యక్తిగత బహుమతులు కూడా అందజేయనున్నట్లు. వారు పేర్కొన్నారు. టోర్నమెంట్ లో పాల్గొనేందుకు ఆసక్తిగల ప్రముఖ పేరొందిన క్రికెట్ జట్లు డిసెంబర్ 20వ తేదీలోగా తమ ఎంట్రీలను కన్వీనర్, ఎస్.కె. సలీం, అబ్బాస్ ఫుట్ వేర్, క్రికెట్ గ్రౌండ్ ఎదురుగా, భద్రాచలం, సెల్ 9440101108 అనే చిరునామాకు పంపించాల్సిందిగా కోరారు. గత 30 ఏళ్లుగా నెహ్రూ కప్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామని, ఈసారి నిర్వహించే ఈ టోర్నమెంట్ కూడా ఎప్పటిలాగే అందరూ తమ అమూల్యమైన సలహాలు, సహకారం అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్కె సలీం, కోశాధికారి కుంచాల సదానందం (సిద్దు) ఉపాధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున పాల్గొన్నారు.




## హెచ్ఐవి పై అవగాహన కోసం విస్తృత ప్రచారం

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 10 దోమకొండ: హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కోసం రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఇటీవల కాలంలో విస్తృత ప్రచారం చేస్తుందని కామారెడ్డి జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాధిక అన్నారు. మంగళవారం దోమకొండ లో సంచార వాహనపు ఎల్ఈడి చిత్ర ప్రదర్శనతో అవగాహన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ... హెచ్ఐవి ని వారించడానికి అవగాహన ముఖ్యమని భావించి ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశామన్నారు. ఇందులో భాగంగానే ఉమ్మడి జిల్లాలో పది రోజులపాటు సంచార వాహనం ద్వారా హెచ్ఐవి, ఎయిడ్స్ ,సుఖ వ్యాధులపై ఎల్ఈడి తెరపై చిత్ర ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల వారు ఎల్ఈడి చిత్ర ప్రదర్శనను తిలకించి, అవగాహన కల్పించుకోవాలని కోరారు. 2030 నాటికి హెచ్ఐవిని నిర్మూలించే దిశగా అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రభు కిరణ్, సిహెచ్ సి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎస్సై ఆంజనేయులు, గ్రామ కార్యదర్శి యాదగిరి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ డిపిఎం చల్లా సుధాకర్, ఐ సి టి సి కౌన్సిలర్ మేక నాగరాజు, వై ఆర్ జి కేర్ లింకు వర్కర్ స్కీం డి ఆర్ పి గర్దాస్ సుధాకర్, రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు బుర్రి రవికుమార్, బిజెపి మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, లింకు వర్కర్ బాలకిషన్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ శ్రీవిద్య, అవుట్రీచ్ వర్కర్లు సాయి, మీనా రెడ్డి, ఆటో యూనియన్ అధ్యక్షులు బొమ్మెర మహాదేవ్, దేవరగట్టు రవికుమార్ పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 10: కామారెడ్డి అర్బన్ మండల స్థాయి సీఎం కప్ పోటీలను నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవునిపల్లి మైదానంలో కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెల నుంచి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సీఎం కప్ పోటీలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. పల్లెల నుంచి క్రీడాకారులను ప్రోత్సహించి వివిధ రంగాలలో నైపుణ్యాలను సాధించుట కొరకు' చదువుతోపాటు క్రీడలు మానసిక ఉల్లాసానికి ఆరోగ్యానికి దోహదపడతాయని వారు విద్యార్థులకు సూచించారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని విద్యార్థులకు సూచించారు. స్నేహభావంతో క్రీడలను విజయవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల హెడ్మాస్టర్ గంగాకిషన్, %బా+ఖీ% సెక్రటరీ హీరాలాల్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభులింగం, లక్ష్మణ్,ఉపాధ్యాయులు జంగం శ్రీశైలం,నవీన్ కుమార్,అశోక్,సునీల్,రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని మినీ స్టేడియం తూర్పు గేట్ వద్ద గల పార్కింగ్ స్థలాన్ని రక్షించాలి

### జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్,వాకర్స్ అసోసియేషన్ మరియు క్రికెట్, వాలిబాల్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఆర్డీవో కి వినతిపత్రం

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ........సోమవారం రోజున ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు కొందరు పిల్లర్ల నిర్మాణం కోసం స్టేడియం పార్కింగ్ స్థలంలో గుంతలు తవ్వినట్టు సమాచారం అందగా, మంగళవారం అట్టి స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. వెంటనే పట్టణానికి చెందిన పలు అసోసియేషన్ లతో సంప్రదించి, అట్టి స్థలాన్ని కబ్జాకి గురికాకుండా ఉండటం కోసం ఆర్డీవో కి వినతిపత్రం ఇవ్వడంతో పాటు మున్సిపల్ కమిషనర్,తహసీల్దార్ లకు సమాచారం ఇచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి, రిటైర్డ్ క్రీడా ఉపాధ్యాయులు వట్టిమల్ల గంగాధర్, వేల్పుల నవీన్, ఆడెపు అర్జున్, సదుల్ల ప్రవీణ్ కుమార్, రవి తదితరులు ఉన్నారు.

# క్రీడాకారులకు ప్రోత్సాహం కరువు

**- నిర్మాణ దశలో మినీ స్టేడియం**

**- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిన వైనం**



రాయికల్ పట్టణ మరియు మండల వ్యాప్తంగా ఉన్న క్రీడకారుల కోసం స్టేడియం నిర్మించాలని గత అనేక సంవత్సరాల నుండి జరిగిన ప్రజా ఉద్యమాల ఫలితంగా 2012వ సంవత్సరంలో ఆనాటి ప్రభుత్వం ,

రెండు కోట్ల నిధుల అంచనా వ్యయంతో గ్రీన్ పీల్డ్ మినీ స్టేడియం ను మంజూరు చేసింది కాగ అట్టి స్టేడియం నిర్మాణ పనులను ఆనాటి ఎమ్మెల్యే ఎల్ రమణ 2014 వ సంవత్సరం లో శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు, ఇట్టి స్టేడియం తో మరింత మంది క్రీడకారులకు సౌకర్యాలు దొరుకుతాయి అని ఆశ పడ్డం కానీ అట్టి ఆశలు అడియాశలు అయ్యాయి

పనులు ప్రారంభించిన సదరు గుత్తే దారు మధ్యలోనే నిర్మాణంతో పనులు ఆపివేశారు, గత పది సంవత్సరాలుగా గ్రీన్ ఫీల్డ్ మీని స్టేడియం అసంపూర్ణంగా నిరుపయోగం గానే ఉంది.

### అసాంఘిక కార్యకలాపాల అడ్డగా

అసంపూర్ణ నిర్మాణంతో ఉన్న ఈ మినీ స్టేడియం గత కొద్ది కాలంగా అ సాంఘిక కార్యకలాపాలకు అడ్డగా,గంజాయి మాదక ద్రవ్యాలు సేవించే వారికి, అక్రమ సంబంధాలు వారికి ఇట్టి భవన సముదాయం ఆవాసంగా మారింది ఊరికి దూరంగా ఉండడంతో పాటు అటువైపు ఇతరులు వచ్చే అవకాశం లేకపోవడంతో ఈ అసాంఘికులు భవనాన్నిఎంచుకున్నారు

### క్రీడ కారులకు ప్రోత్సాహం కరువు

యువతరం క్రీడారంగంలో రాణించాలంటే సరైన ఆటస్థలంతోపాటు, దానికి సంబంధించిన సౌకర్యాలు అత్యవసరం కానీ ఇక్కడ అవి ఏమీ లేకపోవడంతో మండల వ్యాప్తంగా క్రీడల పట్ల యువత మక్కువ చుపడంలేదు ఒకప్పుడు ఛాలెంజ్ గా పోటీ తత్వాన్ని పెంపొందించే క్రీడలు నేడు కరువై పోతున్నాయి ప్రతి స్కూల్ కళాశాలలో క్రీడా ఉపాధ్యాయులు ఉన్న క్రీడకారులు మాత్రం తయారు కాకపోవడానికి ఇదే ప్రధాన కారణం ప్రభుత్వాలు సౌకర్యాలు కల్పిస్తే మన దేశంలో మరింత మంది క్రీడ ప్రతిభ వంతులు ఉద్భవిస్తారు. ప్రభుత్వం తక్షణమే యుద్ధ ప్రతిపదికన ఈ స్టేడియం నిర్మాణం పూర్తి చేసి యువత క్రీడల్లో రాణించాచేలా చెయ్యాలి.

### క్రీడ కారులకు అవకాశలు కల్పించాలి

రాయికల్ పట్టణంలోని గత పది సంవత్సరాలుగా నిర్మాణ దశలోనే నిరుపయోగంగా ఉన్న గ్రీన్ పిల్డ్ మినీ స్టేడియాన్ని తక్షణమే ప్రభుత్వం పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొస్తే మరింత మంది టాలెంట్ ఉన్న ఉన్న క్రీడ కారులు ముందుకు వచ్చే అవకాశం ఉంది క్రీడలలో రానిస్తే వ్యక్తిగత క్రమశిక్షణతో పాటు యువతరంలో పోటీతత్వం పెరిగి మంచి భవితవ్యం ఉన్న దేశం తయారవుతుంది ఈ దిశగా ప్రభుత్వాలు క్రీడా స్థలాలను మరియు స్టేడియాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

**- సామల సతీష్, సామాజిక సేవా నాయకులు**

### ప్రభుత్వం స్పందించాలి

గత ఇరువై సంవత్సరాలుగా క్రీడల ప్రోత్సాహానికి ప్రభుత్వం రాయికల్ పట్టణ కేంద్రంలో అందరికీ అనువైన చోట మినీ స్టేడియం మరియు క్రీడ గ్రౌండ్ ఏర్పాటు చేయాలని అనేకసార్లు ప్రభుత్వాలకు విజ్ఞప్తులు మరియు ఉద్యమాలు చేశాం దాని ఫలితంగా అప్పటి ప్రభుత్వం స్పందించి గ్రీన్ ఫీల్డ్ మిని స్టేడియాన్ని మంజూరు చేసింది నిర్మాణ పనులు కూడ ప్రారంభమయ్యాయి కానీ మధ్యలోనే అసంపూర్ణం నిలిచిపోయాయి ఇప్పుడు పూర్తిగా యువతకు క్రీడల పట్ల ఆసక్తి తగ్గిపోయిందని ప్రభుత్వాలు స్పందించి గ్రీన్ ఫీల్డ్ మిని స్టేడియం నిర్మాణం పూర్తి చేయాలని విన్నపం చేస్తున్నాను.

**- చింతకుంట సాయికుమార్, సామాజిక సేవకులు**



## శీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయ 23వ వార్షికోత్సవం

### మహా అన్నదాన కార్యక్రమం...

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 10: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయ 23వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ అనగా లక్ష్మీదేవి దర్శన కార్యక్రమము మరియు పాదుక,తులసి కోట దర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి అన్నదాతలుగా కామారెడ్డి పట్టణానికి చెందిన చిలువేరి మారుతి శ్రీదేవి దంపతులు ముందుకు రావడం జరిగింది వారికి కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి సన్మానాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయంలో శ్రీ అనగా లక్ష్మీదేవి విగ్రహ ప్రతిష్టాపన జరగడం చాలా సంతోషదాయకమని దేశంలోనే రెండో దేవాలయం గా కామారెడ్డి ప్రతిష్ట చెందిందని,ఆదిలాబాద్ కరీంనగర్ కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుండి భక్తులు పెద్ద సంఖ్యలో రావడం ఆలయ విశిష్టతను తెలియజేస్తుందని,ప్రతి మంగళవారం పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక సేవా కార్యక్రమంలో శ్రీ పరంజ్యోతి సేవా సంఘం ఎంతో ఆదర్శంగా నిలిచిందని సేవకులు అందరికీ అభినందనలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి కావాల్సిన సహాయ సహకారాలను తనవంతుగా అందజేస్తానని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మ భగవాన్ల ఆశీస్సులను పొందడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించిన కామారెడ్డి జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు పప్పుల రాజేంద్రప్రసాద్ శ్రావణి దంపతులు,కొమిరిశెట్టి దిగంబర పావన,పబ్బ వెంకటేష్ అరుణ,పబ్బ వెంకటేష్ జ్యోతి,డాక్టర్ మధుకర్ నిజామాబాద్,ఓంకార స్వరూపిణి ఆర్మూర్,గంజి శ్రీనివాస్ శ్రీదేవి, పసునూరి జగదీశ్వరి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మ భగవానుల ఆశీస్సులను అందజేయడం జరిగింది.నేటి కార్యక్రమంలో సుమారు 1000 మంది అన్నప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సుగుణమ్మ, ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్ చంద్రకళ,ఎర్రం విజయ్ కుమార్ ప్రసన్న,సిద్ధంశెట్టి శ్రీనివాస్ లావణ్య,డాక్టర్ బాలు రజిని, ఎర్రం వినోద్ శిల్ప ఆలయ సేవ పాల్గొనడం జరిగింది.

## భూ తగాదాల నేపథ్యంలో ఒకరి హత్య

### ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు,ఒకరికి 5 సంవత్సరాల జైలు శిక్ష...

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని యమపూర్ గ్రామానికి చెందిన చెదుల రాజేందర్ వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అదే గ్రామానికి కాస సంజీవ్ కి మధ్యలో వ్యవసాయ భూమికి సంబంధించినటువంటి తగదలు జరుగుతుండేవివీటిని మనుసులో పెట్టుకొని చెదుల రాజేందర్ ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో తేది 13 -01 -2022 రోజున పొలంలో పనిచేస్తు ఒంటరిగా ఉన్న రాజేందర్ ను గమనించిన కాస సంజీవ్ మరో నిందితుడైన గోదురు గ్రామానికి చెందినా తైదపల్లి రజనీకాంత్ తో కలిసి తమ వెంట తెచ్చుకున్న కత్తితో రాజేందర్ మెడ పై, కడుపులో,కుడి చేతి పై విచక్షణారహితంగా పొడవుగా తీవ్ర గాయాలైన రాజేందర్ అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఆ తర్వాత ఈ ఇద్దరు నిందితులు రాయికల్ మం.భూపతిపూర్ క్రమానికి చెందినా మూడవ నిందితుడు మంగలారపు లక్ష్మీనారాయణ తో కలిసి కేసు కు సంబందిచిన సాక్ష్యదారాలను నాశనం చేసినారు. మృతుని బార్య లత ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగినది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిదితులు అయిన కాస సంజీవ్, తైదపల్లి రజినీకాంత్, మంగలారపు లక్ష్మీనారాయణ లను కోర్టులో హాజరు పరచడం జరిగింది. కేస్ ను విచారించిన న్యాయమూర్తి నారాయణ నిదితులు అయిన కాస సంజీవ్, రజినీకాంత్ లకు జీవిత ఖైదు,ఒక్కొక్కరికి 10000 జరిమానా,మంగలారపు లక్ష్మీనారాయణ కు 5 సంవత్సరాల జైలు శిక్ష తో పాటు 5000 /- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.

## తెలంగాణ తల్లిని అవమానపరిచిన కాంగ్రెస్

### పాలాభిషేకం చేసి నిరసన తెలిపిన టిఆర్ఎస్ నాయకులు



వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 10: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పా టు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహ రాజకీయానికి నిరసనగా ఏల్లారెడ్డిపేట మండలం లో నారాయణపూర్ గ్రామం లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వరుస కృష్ణ హరి, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, బొప్పాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు అందే సుభాష్, గుల్లపల్లి నరసింహారెడ్డి, ఎలెసాని మోహన్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ నారాయణపురం, ఎంపీటీసీ మజీద్, కే డి సి సి డైరెక్టర్ గోగురి ప్రభాకర్ రెడ్డి, సింగారం దేవరాజ్ ఎల్లారెడ్డిపేట టౌన్ అధ్యక్షులు ఎడ్ల సందీప్, యూత్ అధ్యక్షులు చందనం శివరామకృష్ణ నారాయణపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలి

## కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాచలం, డిసెంబర్ 10 ( వాయిస్ టు డే): ముక్కోటి మహొత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు తమ విధులను అంకితభావంతో పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కలెక్టర్ భద్రాచలం ఆర్డీవో కార్యాలయం లో ముక్కోటి ఏకాదశి మహొత్సవాల నిర్వహణ పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మహొత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ భద్రాచలం ఆర్డీవో, బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ శాఖ చేపట్టాలని చెప్పారు. లాడ్జి, హొటల్ యజమానలనులతో సమావేశం నిర్వహించి ధరల నిర్ణయించాలని సబ్ కలెక్టర్కు సూచించారు.

ఆలయ పరిసరాల్లో సీసీటీవీ లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భద్రాచలం, దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తులు మహొత్సవాలు వీక్షణకు ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని, హంస వాహనం తనిఖీ చేసి దృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈ ఈ ని ఆదేశించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భద్రాచలం, పర్ణశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. భద్రాచలం కరకట్ట వద్ద మరుగుదొడ్ల నిర్మాణం కోసం ప్రణాళికలు సిద్ధం చేయడంలో అలసత్వం వహించిన అధికారుల పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. తెప్పోత్సవం వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలతో పాటు ఈసారి భద్రాచలం పర్యాటక కేంద్రం అభివృద్ధి పరచుటకు గాను రాష్ట్రస్థాయి కళాకారులచే భద్రాచలం ప్రాముఖ్యత తెలిపే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు, గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలో అన్ని విమానాశ్రయాల్లో భద్రాచలం యొక్క ప్రాముఖ్యత తెలిపే విధంగా గోడ పత్రికలు ఏర్పాటు అయ్యే విధంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో గుంతలు పడిన రోడ్డును రెండు రోజుల్లో వెట్ మిక్సర్ తో పుడ్చాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో బి. రాహుల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, దేవస్థానం ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో దామోదరరావు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 22 అమలు చేసి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

**ప్రజాభవన్‌లో SCKS-CITU ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఆందోళన**

**వారం రోజుల్లో సింగరేణి యాజమాన్యంతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తాం**

**సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తాం అధికారుల హామీ**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 10: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 అమలు చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం ఎస్సీ కేవస్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రజా భవన్ లో కాంట్రాక్ట్ కార్మికులు ఆందోళన నిర్వహించారు. 4900 కోట్ల రూపాయల నికర లాభాలను ప్రకటించిన సింగరేణి సమస్థ ఆ లాభాలకు కారణమైన కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచకుండా దోపిడీకి పాల్పడుతుందని ఎస్సీ కేవస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు పేర్కొన్నారు. 2023లో జరిగిన సమ్మె సందర్భంగా సింగరేణి యాజమాన్యం కార్మిక శాఖ ఆధ్వర్యంలో యూనియన్ల మధ్య జరిగిన ఒప్పందాన్ని సైతం యాజమాన్యం అమలు చేయడం లేదని విమర్శించారు. జీవో నెంబర్ 22 అమలు చేయడం కోసం అనుమతించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి యాజమాన్యం 2022 సెప్టెంబర్ 29న లేఖ రాసిందని దానికి ఇప్పటివరకు ప్రభుత్వం సమాధానం చెప్పలేదనిఅన్నారు. కార్మికుల వేతనాలు పెంచడానికి ఎందుకు అనుమతించడం లేదో ప్రభుత్వం ,విద్యుత్ శాఖ మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు .ఈఎస్ఐ అమలు చేయటానికి యాజమాన్యం చెల్లించాల్సిన డబ్బులు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. నర్సరీ వర్కర్లకు సీఎం పిఎఫ్, ఈఎస్ఐ కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోలిండియా వేతనాలు అమలు చేయటానికి ప్రభుత్వం నిర్ణయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు లేకుండా సింగరేణి మనుగడ లేదని అటువంటి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు సెమీ స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని అండర్ గ్రౌండ్ లో పనిచేస్తున్న వారికి 20 శాతం అదన పాలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతినెల ఏడో తేదీ లోపు వేతనాలు చెల్లించే ఆదేశాలు ఉన్నప్పటికీ కాంట్రాక్టర్లు అమలు చేయడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక భారం లేకపోయినప్పటికీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయకుండా తీవ్ర జాప్యం చేస్తున్నారని విమర్శించారు. పర్మినెంట్ కార్మికుల మాదిరిగానే కాంట్రాక్ట్ కార్మికులకు కూడా ప్రొఫెషనల్ టాక్స్ మినహాయింపు నివ్వాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఎస్సీ కేవస్ సిఐటియు డిమాండ్ చేసింది. చట్ట ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులకు కూడా పర్మినెంట్ కార్మికులతో సమానంగా బోనస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు తెలుసుకున్న ప్రజా పాలన నోడల్ ఆఫీసర్ దివ్య దేవరాజ్, ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి చెన్నారెడ్డి సింగరేణి లైజాన్ ఆఫీసర్‌ను ప్రజా భవనకు పిలిపించి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై చర్చించారు. వారం రోజుల్లోపు సింగరేణి యాజమాన్యంతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయించి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై చర్చించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు .వేతనాల పెంపుదల జీవో నెంబర్ 22 అమలు వంటి కీలకమైన సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కారం చేస్తామని మాజీ మంత్రి ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి చెన్నారెడ్డి హామీ ఇచ్చారు .అనంతరం సింగరేణి ప్రధాన కార్యాలయానికి వెళ్లి సింగరేణి డైరెక్టర్ (8పా) నువ్వు కలిసి సమస్యలపై వింత పత్రం అందజేశారు. వినతిపత్రం పై స్పందించిన డైరెక్టర్ అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఎస్సీ కేవస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్,. ఎస్సీ కేవస్ నాయకులు డి.వీరన్న, మహేందర్ ,రాజన్న రాజేష్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ ఉంటే విధుల్లో చేరాలి.. లేకుంటే నియమించాలి



రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ మండలంలోని మంత్య నాయక్ తండ గ్రామ పంచాయతీ పరిధిలో లోక్య నాయక్ తండా ఉన్న అంగన్వాడీ కేంద్రంలో గత ఇరువై రోజులుగా అంగన్వాడి కేంద్రం టీచర్ లేక కొనసాగుతుంది, సామాజిక గాయకులు భూక్య గంగాధర్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు స్త్రీ సంక్షేమ శాఖ అధికారులు స్పందించి వెంటానే స్పందించి టీచర్ లేకపోతే నియమించాలని ఒకవేళ అంగన్వాడి కేంద్రానికి ఉన్నట్లయితే విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కోరారు అంగన్వాడి టీచర్ పోస్ట్ ఖాళీగా ఉంటే ఎలాంటి ప్రలోభాలకు తావు ఇవ్వకుండ భర్తీ చేయగలరని, నిరుపేద గిరిజన పిల్లలకు చదువు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.




## మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

కోదాడ: డిసెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి) మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రజా చైతన్య వేదిక సారధ్యంలో ఎమ్మెస్ జూనియర్ కాలేజీ ఆవరణలో చర్చా వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వుమ్మడి రాష్ట్రంలో మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేసిన ప్రొఫెసర్ బాల గోపాల్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని మాట్లాడుతూ..

1215 లో ఇంగ్లాండ్ రాజు విడుదల చేసిన మొట్టమొదటి హక్కుల ప్రకటన 'మాగ్న కార్ట్. దీని ఆధారంగా 1948 డిసెంబర్ 10 న వెలువడినదే ప్రపంచ మానవహక్కుల దినోత్సవం.మాగ్నా కార్తా లోని అంశాలను మన భారత రాజ్యాంగంలో తీసుకోవడం జరిగింది. గౌరవంగా జీవించే హక్కు, అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించే హక్కు, అంటరానితనాన్ని నిరాకరించే హక్కు, వర్ణ వివక్షత,సమాజంలోని అధిపత్య శక్తుల నుండి రక్షణ, మతస్వేచ్ఛ వంటివే కాకపోతే అనేక అంశాలు పోరుల రక్షణకు రాజ్యాంగం భాద్యత తీసుకొంది. తిలపాపం తల పిరికెడు అన్న చందంగా పాలక వర్గాలు వీటిని సక్రమంగా అమలు పరుచుటలో వైపల్యం చెందుతున్నారు. రాజ్యాంగాన్ని శక్తిహీనంగా చేస్తున్నారు. తమ స్వప్రయోజనాలకై రాజ్యాంగాన్నే మార్చాలనే కుట్రలను పార్లమెంటునే వేదికగా చేసుకోవడం భారతప్రజలకు ద్రోహం చేయడమే. చైతన్యవంతమైన భారత పౌర సమాజం దీన్ని నిరోధించే భాధ్యత తీసుకోవడమే నిజమైన దేశభక్తి. ఈకార్యక్రమంలో రాయపూడి చిన్ని, పందిరి నాగిరెడ్డి ,హరికిషన్, రామనరసయ్య ,భిక్షం ,ఉదయగిరి మస్తాన్, వి నరసింహారావు, జిఎల్ఎన్ రెడ్డి, బడుగుల సైదులు ,జాఫర్ బాబు ,భద్రం వీరాంజనేయులు ,బాబు, మల్లిఖార్జున్ , శ్రీనివాసరావు మల్లయ్య పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలోని ఎం.వి.టీ.సీ నందు పర్యటించిన రక్షణ వారోత్సవ కమిటీ సభ్యులు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 10: మంగళవారం న కొత్తగూడెం ఏరియాలోని మైన్స్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ లో రక్షణ వారోత్సవ కమిటీ సభ్యులు పర్యటించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు హాజరు కావడమైనది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఎం.వి.టి.సి నందు ఉద్యోగులకు ప్రత్యేక వెకేషన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తారని ఉద్యోగస్తులు వారి పరిస్థలాలను పనిచేయనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ రక్షణతో ఎలా పనిచేయాలో వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఎంవిటీసీ మేనేజర్ కు రక్షణ వారోత్సవ కమిటీ సభ్యులు అడిగిన విషయాలను సంబంధిత అధికారులతో వివరించి 55వ రక్షణ వారోత్సవ కమిటీ సభ్యులతో సింగరేణి ఏరియాలో మన కొత్తగూడెం ఏరియా మొదటి బహుమతి పొందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే. గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, రక్షణ వారోత్సవ కమిటీ కన్వీనర్ జీవి కోటిరెడ్డి, కమిటీ సభ్యులు జి.సంబంధం, ఇందా విజయ్ సింగ్, ఎం.వి.టి.సి మేనేజర్ జి. లక్ష్మణ్, అధికారులు కలవల చంద్రశేఖర్, ఇతర అధికారులు, శిక్షణ పొందుతున్న ఉద్యోగులు, అప్రెంటిస్ అభ్యర్థులు పాల్గొనడం జరిగింది.



## భూ యజమానులు హై టెన్షన్ వైర్ కింద 83 ఫీట్ల రోడ్డు వేయటానికి తమ భూములు మున్సిపల్ కి గిఫ్ట్ డీడ్ చేయానికి అంగీకారం

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 10: కామారెడ్డి పట్టణంలోని కామారెడ్డి సబ్ స్టేషన్ నుండి లింగపూర్ శివారులోని బృందావన్ గార్డెన్ వరకు దేవునిపల్లి, లింగాపూర్ శివారు లో లే అవుట్లు చేస్తున్న భూ యజమానులు హై టెన్షన్ వైర్ కింద 83 ఫీట్ల రోడ్డు వేయటానికి తమ భూములు మున్సిపల్ కి గిఫ్ట్ డీడ్ చేయానికి అంగీకారం తెలుపుతున్నామని జిల్లా కలెక్టర్, అడీష్నల్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ గారికి లేఖలు అందజేయటము జరిగింది. ఈ ప్రాంతములో హై టెన్షన్ విద్యుత్ తీగలు ఉన్నందున 83 ఫీ రోడ్డు వేయాలని గతంలో కామారెడ్డి శాసన్న సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంలో వెంటనే స్పందించిన మున్సిపల్ అధికారులు 83 ఫీట్ల రోడ్డుకి మార్కింగ్ చేయటం జరిగింది. కామారెడ్డి సబ్ స్టేషన్ నుండి 83 ఫీట్ల రోడ్డు వేస్తే పట్టణంలో ట్రాఫిక్ సమస్య కొంత వరకు తగ్గటమే కాకుండా నిజామాబాద్ వైపు వెల్లె వారికి గమ్యస్థానం చేరటం సులభ తరం అవుతుందని కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి తెలపటం జరిగింది. రోడ్డు కోసం భూమి నీ ఇవ్వడానికి ముందుకు వచ్చిన యజమానులకు ధన్యవాదాలు తెలపటం జరిగింది.



## ఇంటింటికీ సిపిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 10: కామారెడ్డి పట్టణంలోని సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శిల సమావేశం జరిగింది ఈ సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ జనవరి 25 26 27 28 తేదీలలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు జరుగుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఈనెల 13 నుంచి ప్రారంభమయ్యే సిపిఎం పార్టీ ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి 13వ తేదీ నాడు కామారెడ్డి జిల్లా కేంద్రానికి సిపిఎం పార్టీ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి వస్తున్నారు. కావున జిల్లాలోని శాఖ కార్య దర్శిలు, జిల్లా కమిటీ సభ్యులు అందరూ కూడా 13వ తేదీన జిల్లా కేంద్రానికి రావాలని జిల్లా కేంద్రంలో జరిగే ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కామారెడ్డి జిల్లాలో రైతాంగ ఉద్యమాలు కార్మిక ఉద్యమాలు భూమి సమస్యలు ఇంటి స్థలాల సమస్యలు రేషన్ కార్డులో పెన్షన్లు అలాగే కార్మిక సమస్యలు దాంట్లో ప్రధానంగా బీడీ కార్మిక సమస్యలు రైతు, వ్యవసాయ కార్మిక, విద్యార్థి, యువజన, మహిళా సమస్యలు పరిష్కారానికి జిల్లా అభివృద్ధికి ఎన్నో ఉద్యమాలు నిర్వహించి సిపిఎం పార్టీ ప్రజల పక్షాన నిలబడింది అని అన్నారు. పెట్టుబడిదారుల యజమానుల డబ్బులు సిపిఎం పార్టీ తీసుకోదు కాబట్టి సిపిఎం పార్టీ ప్రజల పార్టీ కాబట్టి కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రజల వద్దకు వస్తున్నది. కావున కామారెడ్డి జిల్లా ప్రజలు పట్టణ ప్రజలు పార్టీని ఆదరించి ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్. కొత్త నరసింహులు. జిల్లా కమిటీ సభ్యులు ముధం అరుణ్. రేక. నర్సింలు. సత్యం. నారాయణ. బాలరాజు. హైమద్. రాజయ్య తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

### డి ఆర్ డి ఓ విద్యా చందన

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 10: అంతర్జాతీయ మరుగుదొడ్డి దినోత్సవం పురస్కరించుకొని నవంబర్ 19 నుండి డిసెంబర్ 10 వరకు నిర్వహించిన కార్యక్రమాల ముగింపు సభ ఐడిఓసి కార్యాలయం డిఆర్డిఏ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ విద్యా చందన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్వహించుకోవాలని,బహిరంగ మల, మూత్ర విసర్జన వల్ల అనేక రకాల వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందన్నారు. మరుగుదొడ్లను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం జిల్లాలో సామూహిక మరుగుదొడ్ల నిర్వహణ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్వహణ పోటీలలో గెలుపొందిన వారికి సన్మానం మేమంటోలు బహూకరించారు. వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్వహణకు గాను 1)అన్నపురెడ్డిపల్లి మండలం పెద్ది రెడ్డిగూడెం గ్రామపంచాయతీలోని కుంజా వినోద,2) బూర్గంపాడు మండలం, ముసలమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని పెరుమళ్ళ శ్రీను,3) బూర్గంపాడు మండలం,పినపాక పట్టి నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని గడ్డల ఇందిరా,4) మణుగూరు మండలం సమితి సింగారం గ్రామం మడకం లక్ష్మి 5) పాల్వంచ మండలం యానం బైలు గ్రామపంచాయతీ పరిధిలోని ముద్దంగుల దేవమ్మ లను సన్మానించారు. సామూహిక మరుగుదొడ్డి నిర్వహణలో బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామంలో సంత సమీపంలో ఉన్న మరుగుదొడ్ల నిర్వహణ కు గాను పంచాయతీ సెక్రెటరీ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి అడిషనల్ డి ఆర్ డి ఓ రవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సారెస్పీ కాలవనీరు విడుదల చేయాలి

### మల్లు నాగార్జున రెడ్డి

కోదాడ/మునగాల డిసెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎస్సారెస్పీ కాలవనీటిని విడుదల చేసి మునగాల నడిగూడెం మోతే మండలాల రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వని కొరారు. మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం చందా చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి హాజరై మాట్లాడారు.శీరాం సాగర్ కాలువ పై షట్టర్లు ఏర్పాటు చేసి సంబంధిత అధికారుల పర్యవేక్షణలో నీటిని సరఫరా చేయాలని కోరారు. సాగర్ కాలపైన ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నడిపించాలని అన్నారు. స్వామినాథన్ కమిషన్ అమలు చేసి వ్యవసాయని పండుగల చేస్తామని చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం,షక్ సైదా, జూలకంటి విజయలక్ష్మి, మండల కమిటీ సభ్యులు స్టాలిన్, వెంకటాద్రి, ఉపేందర్, జ్యోతి,వెంకట కోటమ్మ,నాగయ్య, మల్లారెడ్డి, సైదులు, పిచ్చయ్య, నర్సయ్య, కృష్ణారెడ్డి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కప్ 2024ను ప్రారంభించిన కలెక్టర్

భద్రాచలం, డిసెంబర్ 10 (వాయిస్ టుడే): సీఎం కప్ 20 24 మండల స్థాయి పోటీలను మంగళవారం భద్రాచలం లో కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రారంభించారు. భద్రాచలం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో ఈ పోటీలకు ఏర్పాట్లు చేశారు. వాలీబాల్, కోకో, కబడ్డీ, ఫుట్బాల్, అథ్లెటిక్స్ క్రీడలను ప్రారంభించారు. ఈ పోటీల్లో సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడాకారులు ఈ పోటీలలో ప్రతిభ చూపి, రాష్ట్రస్థాయిలో కూడా మెడల్స్ సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ స్పోర్ట్స్ ఆఫీసర్, ఎం పరంధామ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎంఈఓ, డి ఎల్ పి ఓ భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో , పీడీ లు మరియు పి ఈ టి లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి పాల్గొన్నారు.



## హైస్కూల్ లో సీఎం కప్ ప్రారంభం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట హై స్కూల్ లో మండల, మున్సిపల్ పరిదిలో సీఎం కప్ ను ప్రారంభించిన యాదాద్రి మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధాహేమె%శీ%దర్ గౌడ్, మరియు డీఈవో, ఎంపీడీవో, యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ,, ఎంఈఓ, స్కూల్ హెచ్ఎం,



## పేద ప్రజలకు సేవచేయడమే బీర్ల ఫౌండేషన్ లక్ష్యం బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఫౌండేషన్ తో ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గా ఉన్న అప్పటి ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలయ్య అనేక సేవలు చేశారు. ఇప్పుడు బీర్ల ఫౌండేషన్ ఛైర్ పర్సన్ గా బీర్ల అనిత ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందిస్తూ అదేవిధంగా ఉచిత అంబులెన్స్ తో సేవలందిస్తు ఎంతో మంది ప్రాణాలకు ఉపిరిణిస్తున్నారు.నిరుపేద అడబిడ్డ పెళ్లిళ్లకు ఆర్థిక సహాయలు,కానుకలను అందజేస్తూ ఆసరాగా బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత ఉంటున్నారు.మోటకొండూరు మండల చావపూర్ గ్రామానికి చెందిన గంగపురం రేణుక శంకర్ కూతరు వివాహానికి,రాజపేట మండలం చల్లురు గ్రామానికి చెందిన మహమ్మద్ యాకుబి కూతురు వివాహానికి,యాదగిరిగుట్ట న్యూ గుండ్లపల్లికి చెందిన వడ్డేమాన్ భార్గవి,దీపక్ కుమార్ కూతరు వివాహానికి,యాదగిరిపల్లి కి చెందిన సురేష్ గాయపడగా వారి కుటుంబాలకు సహాయం చేసి బీర్ల అనిత అండగా నిలుస్తున్నారు.అదేవిధంగా ఉచిత అంబులెన్స్ సౌకర్యం కోసం 8297107108 నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు. పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా బిర్లా ఫౌండేషన్ పని చేస్తుందని తెలిపారు.



## వైభవంగా శ్రీ సువర్చల హనుమద్ కళ్యాణం

### శ్రీమద్ది క్షేత్రంలో పోటెత్తిన భక్తులు

జంగారెడ్డిగూడెం, డిసెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం, గురువాయిగూడెం గ్రామంలో తెల్ల మద్ది చెట్టు తొర్రలో స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. పూర్వాభాద్ర నక్షత్రం సందర్భంగా ఆలయ మండపంపై ప్రత్యేక పూలతో అలంకరించిన వేదికపై శ్రీస్వామి, అమ్మవార్లను ఆశీనులను చేసి, అర్చక స్వాములు వైఖానస ఆగమ శాస్త్రబద్ధంగా శ్రీ సువర్చలా హనుమద్ కల్యాణ క్రతువు నిర్వహించారు. ఈ కళ్యాణంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణం తిలకించారు. భక్తులకు స్వామి వారి నిత్యాన్నదాన సత్రం లో అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఆర్వీ. చందన తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై పండుగ సాయన్న విగ్రహం

**పాఠ్యపుస్తకాల్లో సైతం సాయన్న జీవితచరిత్ర ...**

**సీఎం రేవంత్‌ను కోరామన్న ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ..**

**134వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి ...**





మక్తల్ డిసెంబర్ 10 వాయిస్ టుడే ప్రతినిధి: బహుజన వీరుడు, తెలంగాణ రాబిన్ హుడ్.. ఉమ్మడి పాలమూరు ముద్దుబిడ్డ.. "పండుగ సాయన్న" జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. పండుగ సాయన్న 134వ వర్ధంతి పురస్కరించుకొని మక్తల్ పట్టణంలోని ముదిరాజ్ భవనంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రజాకార్ల పాలనలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం పోరాటం చేసిన యోధుడు పండుగ సాయన్న అని.. పెద్దోన్ని కొట్టి పేదోడికి సంక్షేమ ఫలాలు అందించిన గొప్ప నాయకుడు పండుగ సాయన్నని అన్నారు. హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై పండుగ సాయన్న విగ్రహాన్ని ప్రతిష్టించాలని, దీంతోపాటు పాఠ్యాంశాలలో పండుగ సాయన్న జీవిత చరిత్రను విద్యార్థులకు తెలియజేశాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ కు తెలిపానని , సీఎం సైతం ఇందుకు సానుకూలంగా స్పందించారని తెలిపారు. పండుగ సాయన్న కేవలం ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాదని, బలహీన వర్గాల అందరికీ కులం మతం భేదం లేకుండా అందరికీ సాయం అందించాడని.. పండుగ సాయన్నకు ఒక కులం మతం లేదని అన్నారు. ఒక చాకలి ఐలమ్మ, ఒక అంబేద్కర్ తరహాలో పండుగ సాయన్న సైతం అందరివాడు అని అన్నారు. లక్షలాది ప్రజలు ఒత్తిడి చేసిన కుట్రలు చేసి పండుగ సాయన్నను చంపారని, ఇప్పటికీ పల్లెల్లో పాటల రూపంలో పండుగ సాయన్న బతికే ఉన్నారని అన్నారు. సాయన్న జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని తెలిపారు. కార్యక్రమంలో మక్తల్ మత్స్య సంఘం అధ్యక్షులు కొళ్ల వెంకటేష్, సెక్రటరీ సుకన్య శేఖర్, నాయకులు వాకిటి శ్యామ్, తిరుపతి నర్సింలు, మామిళ్ళ కిష్టప్ప, కావలి శ్రీహరి, వల్లంపల్లి లక్ష్మణ్, కావలి ఆంజనేయులు, కట్టా వెంకటేష్, సీఎన్ మూర్తి, నాగరాజ్, కావలి రాజేందర్, చందాపూర్ వెంకట రాములు, కాకులారం అశోక్, మామిళ్ళ బుగ్గప్ప, మామిళ్ళ పృథ్వీరాజ్, అంజి, వాకిటి రమేష్, శ్యాం కుమార్, కల్లూరి గోవర్ధన్, వాకిటి నాగరాజు, తిరుపతి మూర్తి, ఇతర ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## దొంగతనం కేసులో నలుగురు వ్యక్తుల అరెస్టు..

### 70 లక్షల విలువైన బంగారం, వెండి స్వాధీనం..

ఏలూరు, డిసెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి) : అంతర్ జిల్లా హౌస్ బ్రేకింగ్ లకు పాల్పడే నలుగురు వ్యక్తులను గణపవరం పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి 70 లక్షల రూపాయలు విలువైన బంగారం, వెండి వస్తువులు, 63,000 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలు ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ వెల్లడించారు. మంగళవారం ఎస్పీ మీడియా సమావేశం నిర్వహించారు. మణికంఠ సాయి శ్రీనివాస్, మౌని సన్నీ అనే సన్నీ, హేమ కుమార్ అనే హేమంత్ , రత్న శేఖర్ లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా వారి వద్ద నుంచి 700 గ్రాముల బంగారపు వస్తువులు, ఏడు కేజీలు వెండి వస్తువులు, 63 వేల రూపాయలు నగదు స్వాధీనం చేసినట్లు చెప్పారు. ఈ నలుగురు నిందితులపై ఏలూరు జిల్లాలో గణపవరం, భీమడోలు పశ్చిమ గోదావరి జిల్లాలో ఉండి, ఆకివీడు పోలీస్ స్టేషన్ పరిధిలలో 10 కేసులు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు.

**మహిళ అరెస్టు..**

**18.73 లక్షలు విలువైన బంగారం స్వాధీనం..**

ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇంట్లో నమ్మకంగా పనిచేస్తూ దొంగ తనానికి పాల్పడిన ఒక మహిళను పోలీసులు ఆగస్టు ఆమె వద్ద నుంచి 18,73,500 రూపాయలు విలువైన 302.50 బంగారపు వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పై రెండు కేసులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నిడమర్రు ఇన్స్పెక్టర్ ఎం సుభాష్,ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ వి కోటేశ్వరరావు, భీమడోలు యూ జే విల్సన్, భీమడోలు ఎస్ఐ సుధాకర్,గణపవరం ఎస్సై మణికుమార్, చేబ్రోలు ఎస్సై సూర్య భగవాన్, నిదాఘ్రము ఎన్ వీర ప్రాసద్ ఏలూరు త్రీ టౌన్ ఎస్ఐ రాంబాబు లను జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు.



## సీఎం కప్ 2024ను ప్రారంభించిన కలెక్టర్

భద్రాచలం, డిసెంబర్ 10 (వాయిస్ టు డే): సీఎం కప్ 20 24 మండల స్థాయి పోటీలను మంగళవారం భద్రాచలం లో కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రారంభించారు. భద్రాచలం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో ఈ పోటీలకు ఏర్పాట్లు చేశారు. వాలీబాల్, కోకో, కబడ్డీ, ఫుట్బాల్, అథ్లెటిక్స్ క్రీడలను ప్రారంభించారు. ఈ పోటీల్లో సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడాకారులు ఈ పోటీలలో ప్రతిభ చూపి, రాష్ట్రస్థాయిలో కూడా మెడల్స్ సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ స్పోర్ట్స్ ఆఫీసర్, ఎం పరంధామ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎంఈఓ, డి ఎల్ పి ఓ భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో , పీడీ లు మరియు పి ఈ టి లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి పాల్గొన్నారు.

## హైస్కూల్ లో సీఎం కప్ ప్రారంభం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట హై స్కూల్ లో మండల, మున్సిపల్ పరిదిలో సీఎం కప్ ను ప్రారంభించిన యాదాద్రి మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధాహేమె%శీ%దర్ గౌడ్, మరియు డీఈవో, ఎంపీడీవో, యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ,, ఎంఈఓ, స్కూల్ హెచ్ఎం పాల్గొన్నారు.



## రాజీమార్గమే రాజ్య మార్గం: ఎస్పీ డి.జానకి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా డిసెంబర్: 10: పాలమూరు ఈనెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపిఎస్ అన్నారు, రాజమార్గమని, కక్షకారుణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపిఎస్ అన్నారు. ఈ మేరకు మంగళవారం పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల 14 తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు, పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను లను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.



## క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరగాలి

జూబ్లీ హిల్స్ 10 డిసెంబర్ (వాయిస్ టుడే ): రహమత్ నగర్ డివిజన్ ఎస్ పి ఆర్ హిల్స్ గ్రౌండ్ లో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బుధవారం రోజు జరగబోయ గ్రాండ్ క్రిస్మస్ వేడుకల పనులను కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పరిశీలించారు..ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బుధవారం రోజు సాయంత్రం 5 గంటలకు జరగబోయే గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి దైవ దీవెనలు పొందుకోవాలని వారు పేర్కొన్నారు.. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య వాక్యోపదేశలుగా కల్వరి మినిస్ట్రీ పాస్టర్ ప్రవీణ్ కుమార్ -సిస్టర్ షారున్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య గణ్యవ్యక్తులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ పాస్టర్ ఫెలోషిప్ ప్రతినిధులు మరియు కాంగ్రెస్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.





## 76వ వరల్డ్ హ్యూమన్ రైట్స్ డే

పంజాగుట్ట: 76 వ వరల్డ్ హ్యూమన్ రైట్స్ డే సందర్భంగా పంజాగుట్ట ఇన్స్పెక్టర్ బండారి శోభన్ గారిని మరియు బోరబండ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ భోపాల్ గౌడ్ ను మరియు ఎస్ఐలకు సన్మానం చేసిన మామేళ్ల నాగష్. వర్కింగ్ ప్రెసిడెంట్. సౌత్ ఇండియా.. మరియు హైదరాబాద్ జాయింట్ సెక్రటరీ గోస్ దివాకర్. మహమ్మద్ రహీమ్. వైస్ ప్రెసిడెంట్ జూబ్లీహిల్స్ మహమ్మద్ యూసుఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జూబ్లీహిల్స్.పాల్గున్నారు... బోరబండ పోలీస్ అధికారులు వరల్డ్ హ్యూమన్ రైట్స్ నెంబర్స్ కి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆమె తెలంగాణ తల్లి కాదు.. చేతి గుర్తు తల్లి

### విగ్రహాలు మార్చితే చరిత్ర మారదు

### మాజి ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బియర్ఎస్ పార్టీ కార్యాలయం లో పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహరెడ్డి అధ్యక్షతన మాజీ మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ విలేకరుల సమావేశానికి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి చిహ్నంగా తెలంగాణ తొలిముఖ్యమంత్రి కే సీఆర్ తీసుకొచ్చిన తెలంగాణ తల్లి విగ్రహంలో ఒక చేతిలో బతుకమ్మ, గద్వాల, పోచంపల్లి నేతన్నల కృషి చూపించే పట్టు చీర, కరీంనగర్ వెండి మట్టెలు, మెట్ట పంటలకు చిహ్నంగా మక్కకంకులు ఉండేవని కోహినూర్ వజ్రంతో కిరీటంతో పాటు వడ్డాణం, జరీ అంచుచీర, నిండైన కేశ సంపదతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని తీర్చిదిద్దారని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విగ్రహం రూపురేఖల్లో మార్పులుచేర్పులు చేశారని ఆకుపచ్చ చీరలో తెలంగాణ తల్లి విగ్రహం ఉందని,అయితే ఇందులో బతుకమ్మ కనిపించలేదని అన్నారు.విగ్రహ నమూనా బయటికొచ్చినప్పటి నుంచే ఇది తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసే కుట్ర అని వాదిస్తూ వచ్చిందని ఆయన అన్నారు.తెలంగాణ ఆత్మగా భావించే బతుకమ్మ లేకుండా విగ్రహాన్ని ఎలా రూపొందిస్తారని అన్నారు.

బితెలంగాణ తల్లి అంటే కేవలం విగ్రహం కాదని తెలంగాణ తల్లి మన ఉద్యమాల కేతనం, మన స్వాభిమాన సంకేతం అని అన్నారు. తెలంగాణ తల్లి మన అస్తిత్వ ప్రతీక అని తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం అంటే తెలంగాణ స్ఫూర్తిని అవమానించడమేనని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ గతంలో మేము జిల్లెల్ల %ఇ% రోడ్డు నుండి ఇల్లంతకుంట వరకు డబుల్ రోడ్డు, ఇల్లంతకుంట నుండి సిద్దిపేట వరకు ఫోర్ వే లైన్ ను మంజూరి చేసినాము.వాటి పనులను మీరు త్వరలో మొదలు పెట్టాలని అలాగే పెద్దలింగాపూర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తొందరగా ప్రారంభించి ఇల్లంతకుంట మండల కేంద్రంలో నూతన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పనులు ప్రారంభించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మేన్ సిద్ధం వేణు, పాక్స్ చైర్మెన్ రొండ్ల తిరుపతి రెడ్డి,ఇల్లంతకుంట మాజి ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య యాదవ్, మండల సర్పంచ్ ల ఫోరమ్ మాజి ఉపాధ్యక్షులు బొల్లం వెంకటేశం,జిల్లా, మండల,గ్రామ నాయకులు,మాజీ ఉప సర్పంచ్ లు,మాజీ వార్డు సభ్యులు,బి.ఆర్ఎస్.పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన దాస్యం

**స్థానికులకే 60శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలి**

**వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేత**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ఢిల్లీలో మంగళవారం రోజున ఎంపీ వద్దిరాజ్ రవి చంద్ర, ఇతర నాయకులతో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని ఆయన కార్యాలయంలో ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని దాస్యం వినయ్ భాస్కర్ శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వేమంత్రి తో దాస్యం మాట్లాడుతూ 60 ఏండ్ల స్వరాష్ట్ర స్వప్నం ఎలాగో 40 ఏండ్ల కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల కల అని తెలిపారు. నాడు ఉద్యమ సమయంలో శ్రీకృష్ణ కమిటీ కి కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని, నాటి ఉద్యమ నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, నాటి పార్లమెంట్ సభ్యులు, మేము కలిసి విభజన చట్టంలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, ట్రైబల్ యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని పొందుపర్చేలా ఒత్తిడి చేసిన విషయాన్ని వినయ్ భాస్కర్ గుర్తు చేశారు. న్యాయంగా కాజీపేటకు రావలసిన కోచ్ ఫ్యాక్టరీ పలు రాష్ట్రాలకు తరలి పోయిన తీరును, వివిధ దశల్లో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం కలిసి వచ్చే ఉద్యమ శక్తులతో కలిసి చేసిన పోరాటాన్ని, కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు కావాల్సిన స్థలాన్ని సైతం కేసీఆర్ హయాంలోనే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి అప్పగించిందన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్ ను డివిజన్ స్థాయికి త్వరిత గతిన అప్ గ్రేడ్ చేయాలని కోరారు. కాజీపేట రైల్వేస్టేషన్ లో కొన్ని రైళ్లు ఆల్ట్ జరగాలని, ప్లాట్ ఫామ్స్ పెంచాలని, ఎక్కువ బడ్జెట్ కేటాయించాలని కోరారు. కాజీపేటలో ఉన్న రైల్వే స్టేడియంని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రకటనను స్వాగతిస్తున్నామని.. ప్రజల అభిష్టాన్ని అర్థం చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ కోచ్ ఫ్యాక్టరీ, డివిజన్ ఏర్పాటును సాధ్యమైనంత త్వరగా చేపట్టాలి వినయ్ భాస్కర్ కోరారు. అంతేకాకుండా కోచ్ ఫ్యాక్టరీలో 60 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని కోరారు. కాజీపేట ఐటీఐ కాలేజీ విద్యార్థులకు స్థానికంగా అప్రెంటిషిప్ కల్పించాలని కోరారు. చిరువ్యాపారులకు వెండింగ్ జోన్లు కట్టించాలని, బోడగుట్ట ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. నిర్మాణంలో ఉన్న ఫాతిమా బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా రైల్వే శాఖ చర్యలు ఉండాలని కోరారు. రైల్వే సమన్వయం, ఇతర సహకారం అందించాలని వినయ్ భాస్కర్ కోరారు. కేంద్ర మంత్రి ని కలిసిన వారిలో 47 కార్పొరేటర్ సంకు నర్సింగ్, సీనియర్ నాయకులు నార్ల గిరి రమేష్, కోంద్ర శంకర్, దువ్వ కనకరాజు, బరిగెల వినయ్, గబ్బెట శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# హుస్నాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న విగ్రహావిష్కరణ





### -ముఖ్య అతిథిగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం)డిసెంబర్ 10:సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి ,సిద్దిపేట డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి , సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల జయరాజ్ ఇతర ముఖ్య నేతలుపాల్గొన్నారు

మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఒక్కొక్కరుగా బొమ్మ వెంకన్న తో ఉన్న సంబంధం గుర్తు చేశారు. 1986 లో డిగ్రీ కాలేజి విద్యార్థి బొమ్మ వెంకన్న చొక్కారావు గకి శిష్యుడు . కాలేజి గొడవ లో వాళ్ల దగ్గరకు పోయేవాడి నన్నారు. 1987 లో విద్యార్థి నాయకుడిగా గెలిచానన్నారు. 1991-92లో NSUI జిల్లా అధ్యక్షుడిగా ఈ ప్రాంతానికి వచ్చానన్నారు . కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంతం బొమ్మ వెంకన్న కమ్యూనిస్టు పార్టీ దేశిని మల్లయ్య తో సంబంధాలు ఉండేవని గుర్తు చేశారు.

బొమ్మ వెంకన్న కి ఘన నివాళులుఅర్పించారు. నాకా చౌరస్తా లో నలుగురు విగ్రహాలు ఏర్పాటు చేసుకుంటామని తెలిపారు. బొమ్మ వెంకన్న , దేశిని మల్లయ్య , బొప్పరాజు లక్ష్మీకాంత రావు గార్ల విగ్రహాలు పెట్టుకుందామన్నారు. వారు ఇచ్చిన మార్గదర్శకత్వం తో మీరు ఇచ్చిన ఆశీర్వాదంతో గెలిచి ..మంత్రి నయ్యానన్నారు . సంవత్సరం క్రితం చెప్పా హుస్నాబాద్ కి ప్రాధాన్యత కల్పిస్త అని చెప్పా.. గౌరవం పెంపొందిస్తున్నన్నారు. ఏదైనా శుభకార్యాలకు లెటర్స్ పంపిస్తుంటా ఇది బొమ్మ వెంకన్న దగ్గర నుండి నేర్చుకున్నన్నారు. నా దగ్గరకు ఏ లెటర్ వచ్చిన దానికి స్పందిస్తనన్నారు. నా రాజకీయ గురువు చొక్కారావు చెప్తుండే వారు ప్రజలతో ఉండాలని కరీంనగర్ లో 1989-94 వరకు ఎమ్మెల్యే .. ఇండిపెండెంట్ గా గెలిచిన జగపతి రావు కు వ్యతిరేకంగా బొమ్మ వెంకన్న మేమంతా కలిసి అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు . ఇక్కడ కాంగ్రెస్ సీపీఐపార్టీ లకు అనేక ఘర్షణలు ఉండేవని గుర్తు చేశారు.

చాడ వెంకటరెడ్డి,బొమ్మ వెంకన్న కలిసి సామరస్య వాతావరణం ఏర్పాటు చేశారు. నియోజకవర్గ అంశాలకు చాడ వెంకటరెడ్డి సలహాలు సూచనలు చేస్తుంటారు.మాజీ ఎమ్మెల్యేలు సతిష్ బాబు ,ప్రవీణ్ రెడ్డి పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ను కూడా నియోజకవర్గ అభివృద్ధి కి సలహాలు సూచనలు అడుగుతున్నామన్నారు. రాజకీయాలు వేరు అభివృద్ధి వేరు కెసిఆర్ గౌరవెల్లి ప్రాజెక్ట్ వద్ద కుర్చీ వేసుకుని కడతా అన్నారు ఏమైందని గుర్తు చేశారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంచ వరదకాలువ ద్వారా నిల్లెత్తి పోస్తామన్నారు. గౌరవెల్లి గండి పల్లి ప్రాజెక్టు. ఎప్పుడో పూర్తి కావాల్సిందికాని నేను ఎన్నిక కాగానే 430 కోట్లు గౌరవెల్లి ప్రాజెక్టు కాలువలకు కేటాయించుకున్నామన్నారు.

### రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు కి నిధులు కేటాయించలేదు..

త్వరలోనే కాలువకు పూర్తి చేసి ఈప్రాంత రైతాంగానికి నీళ్లు అందిస్తామని చెప్పారు చౌటపల్లి ప్రాంతంలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తున్నాం.. మీ అందరి ఆమోదంతో మాత్రమే అక్కడికి పోతాం..మీకు ఒక పైసా అన్యాయం చేయమన్నారు అక్కడ పారిశ్రామిక కారిడార్ సహకరిస్తున్న ప్రజలకు ధన్యవాదాలుతెలియజేశారు విద్యా వైద్యం ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు వైద్యం కోసం మరో 150 పడకల ఆసుపత్రికి అదనంగా అందుబాటులోకి తెచ్చామన్నారు. గతంలో ఇచ్చిన నాయకుల స్ఫూర్తి తో ముందుకు పోతున్నమన్నారు బొమ్మ వెంకన్న చూపే ప్రేమ అభిమానం చిరస్థాయిగా ఉంటుందన్నారు బొమ్మ వెంకన్న ప్రేమా ఆప్యాయతలు ఉంటాయన్నారు. హుస్నాబాద్ ను ఆదర్శ నియోజకవర్గంగా అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని సంకల్పంతో ముందుకు పోతున్నమన్నారు. స్టేడియం ,ఎల్లమ్మ చెరువు ,బస్ స్టాండ్ ప్రకాశవంతంగా కనిపించేలా చేస్తున్నామన్నారు.




## గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం: డాక్టర్ వైష్ణవి

మిర్యాలగూడ డిసెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని మెరుగైన వైద్య సేవలు అందించడమే మా ప్రధాన లక్ష్యం,అని మిర్యాలగూడ అపోలో రీచ్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వైష్ణవి అన్నారు. శెట్టిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం సందర్భంగా ఆమె మాట్లాడారు."ఈ శిబిరంలో రక్తపరీక్షలు, షుగర్ టెస్ట్‌లు, బీపీ పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులు ఉచితంగా అందజేశాము. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడంతో పాటు, సాధ్యమైనంత వరకు ఉచిత వైద్య సేవలు అందించడం మా బాధ్యతగా భావిస్తున్నాము. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం సంతోషకరం," అని ఆమె అన్నారు.

### శెట్టిపాలెంలో అపోలో హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి గ్రామస్తులు విశేషంగా స్పందించారు.ఈ కార్యక్రమం ద్వారా 100కుపైగా గ్రామస్తులు వైద్య సేవలు పొందారు.అపోలో హాస్పిటల్ టీమ్ చేసిన ఈ సేవలను గ్రామస్థులు అభినందించారు. గ్రామాల్లో ఇటువంటి శిబిరాలు తరచుగా నిర్వహించాలి అని పలువురు గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.అపోలో రీచ్ హాస్పిటల్ మెడికల్ క్యాంప్ ఇంచార్జ్ హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టడం తమ ప్రధాన లక్ష్యమని, ఈ తరహా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా చేపట్టాలని భావిస్తున్నామని శిబిరంలో అపోలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మధులత, డాక్టర్ వైష్ణవి,రవి, మార్కెటింగ్ రిలేషన్స్ శ్రీనివాసులు,మహేష్,సైదులు, నరేష్,తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు క్రీడారంగంలో ప్రపంచ స్థాయి పోటీపడాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ హరిలింగం

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా డిసెంబర్ 10 : నవాబు పేట్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ 2024"పల్లె నుండి ప్రపంచస్థాయి విజేతల కోసం ఎంపిక"ను నిన్న మంగళవారం నవాబుపేట్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు గల క్రీడా ప్రాంగణంలో మండల ప్రత్యేక అధికారి శంకరాచారి,అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి,ముఖ్యఅతిథిగా హాజరైన మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పల్లెల్లో నీ యువతీ యువకులలో ఉన్న క్రీడా నైపుణ్యాలను అభివృద్ధి పరిచి ప్రపంచ స్థాయి క్రీడాకారులతో పోటీపడే విధంగా ఈ కార్యక్రమం నిర్ణయించడం జరిగింది ,విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని,మన తెలంగాణ క్రీడాకారులు ప్రపంచ స్థాయిలో పాల్గొని మన రాష్ట్రానికి గుర్తింపు తేవాలంటూ,క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,రాష్ట్ర మత్స్యశాఖ సెక్రటరీ కోట్ల రాజేష్(కొండల్),జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మైనుద్దీన్,సీఎం కప్ మండల కన్వీనర్ ఎంపీడీవో జయరాం నాయక్,సీఎం కప్ మండల మెంబర్స్ గా,తాసిల్దార్ శ్రీనివాస్,మండల విద్యాధికారి నాగ్యా నాయక్,ఎస్సై విక్రమ్,ఎంపీఓ భద్రూ నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అయోమయంలో మాట్లాడుతున్న వినయ్ భాస్కర్

**ఢిల్లీలో ధర్నా దివాలకోరు రాజకీయానికి నిదర్శనం**

**వినయ్ భాస్కర్ హయాంలో వసూళ్లు.. కబ్జాలకు కేరాఫ్**

**మాజీ ఎమ్మెల్యే దాస్యంపై రావు పద్మ రెడ్డి ధ్వజం**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అధికారం కోల్పోయిన అయోమయంలో ఏదేదో మాట్లాడుతున్నారని.. కోచ్ ఫ్యాక్టరీ పనులు పనులు పూర్తవుతూ 2025 లో వ్యాగన్ మరియు వందే భారత్ కోచ్ ల నిర్మాణం పూర్తి చేసుకొని బయటికి వచ్చే తరుణంలో అరడజను మందితో ఢిల్లీలో ధర్నాలు చేస్తూ వినతి పత్రాలు ఇవ్వడం వారి దివలకోరు రాజకీయాలకు నిదర్శనం అని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పై రావు పద్మ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గత 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి అభివృద్ధిని మరిచి అవినీతినీ పెంచారని, కాజీపేట ఫాతిమా నగర్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణంలో కాంట్రాక్టర్ కి 16 కోట్లు, రైల్వే శాఖకు 18 కోట్లు ఎగనామం పెట్టి.. అదేవిధంగా అలైన్మెంట్ బ్రిడ్జి కొరకు ఆ స్టీల్ కంపెనీకి 10 కోట్లు పెట్టి రెండు సంవత్సరాల నుండి ఆ యొక్క బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకుండా ఆపి ఈరోజు ఏదో ఎలాగాబెట్టినట్టుగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మాస్టర్ ప్లాన్ల అని, గ్రీన్ జోన్, రెడ్ జోన్ పేర్లు చెప్పి వసూళ్లకు తెరలేపారన్నారు. హనుమకొండలో ఒక్కపుడు ఒక వెలుగు వెలిగిన పేద విద్యార్థులు చదువుకునే కాకతీయ యూనివర్సిటీ వీరి పాలనలో అస్తవ్యస్తంగా మార్చారు అని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వీరు వీరి నాయకులు కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఉద్యోగాలు ఎలా అమ్ముకున్నారో ప్రజలందరికీ తెలుసని ... ఇప్పుడు కోచ్ ఫ్యాక్టరీ పేరుతో మరోసారి ఇక్కడ కూడా అమ్మకాలు పెట్టాలని చూస్తున్నారు కానీ అది జరగనివ్వం అని.. కాజీపేట ప్రజలను ఇంకా మభ్యపెట్టాలని చూస్తున్న వినయ్ భాస్కర్ కి తన హయంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తానని చెప్పి వేసిన శిలాఫలకం తన కోసం ఎదురుచూస్తుంది అని అన్నారు. హనుమకొండ నగరంలో గత 10 సంవత్సరాల నుండి ఏదైన అభివృద్ధి జరిగింది అంటే అది నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన అమృత్, హృదయ్, స్మార్ట్ సిటీ, వంటి నిధులతో మాత్రమే అని, విధి వ్యాపారుల కోసం 43000 మందికి ఆర్థిక సాయం చేశారని.. వినయ్ భాస్కర్ హయంలో హనుమకొండ నగరం కబ్జాలకు కేర్ ఆఫ్ నిలిచింది అని రావు పద్మ రెడ్డి తెలియజేశారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 11 డిసెంబరు 2024



## కేంద్ర విమానయన శాఖ మంత్రిని కలిసిన ఎంపీ డాక్టర్ కావ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా, వాయిస్ టుడే: వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్‌పోర్ట్ పనులు త్వరితగతిన ప్రారంభించాలని కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ని ఢిల్లీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మామునూరు ఎయిర్‌పోర్ట్ లో పనుల ప్రారంభం గురించి కేంద్ర మంత్రితో చర్చించారు. వరంగల్ మామూనూరు విమానాశ్రయం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని విమాన రాకపోకలు ప్రారంభించాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. భవిష్యత్ అవసరాల కొరకు రెండేళ్లలో ఎయిర్ పోర్ట్ పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవలని కోరారు. రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత అంతటి ప్రాధాన్యం ఉన్న వరంగల్ ను రెండో రాజధానిగా డెవలప్ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 4వేల కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. ఇప్పటికే కుడా మాస్టర్ ప్లాన్ కు ఆమోదం, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు భూములు ఇచ్చిన 863 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు ఎయిర్‌పోర్ట్ పునరుద్ధరణ కోసం 205 కోట్లతో భూసేకరణకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పౌర విమానయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు రెండు సంవత్సరాలలో విమానాల రాకపోకలు ప్రారంభం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. అందుకు ఎంపీ కావ్య కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.



## పేద ప్రజలకు సేవచేయడమే బీర్ల ఫౌండేషన్ లక్ష్యం

### - బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఫౌండేషన్ తో ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గా ఉన్న అప్పటి ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలయ్య అనేక సేవలు చేశారు. ఇప్పుడు బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ గా బీర్ల అనిత ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందిస్తూ అదేవిధంగా ఉచిత అంబులెన్స్ తో సేవలందిస్తు ఎంతో మంది ప్రాణాలకు ఉపిరిణిస్తున్నారు.నిరుపేద అడబిడ్డ పెళ్లిళ్లకు ఆర్థిక సహాయలు,కానుకలను అందజేస్తూ ఆసరాగా బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత అన్నారు. మోటకొండూరు మండల చావపూర్ గ్రామానికి చెందిన గంగపురం రేణుక శంకర్ కూతురు వివాహానికి,రాజపేట మండలం చల్లురు గ్రామానికి చెందిన మహమ్మద్ యాకుబి కూతురు వివాహానికి,యాదగిరిగుట్ట న్యూ గుండ్లపల్లికి చెందిన వడ్డేమాన్ భార్గవి,దీపక్ కుమార్ కూతురు వివాహానికి,యాదగిరిపల్లి కి చెందిన సురేష్ గాయపడగా వారి కుటుంబాలకు సహాయం చేసి బీర్ల అనిత అండగా నిలుస్తున్నారు.అదేవిధంగా ఉచిత అంబులెన్స్ సౌకర్యం కోసం 8297107108 నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు. పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా బిర్లా ఫౌండేషన్ పని చేస్తుందని తెలిపారు.



## 11వ వ్యవసాయ గణన పకడ్బందీగానిర్వహించాలి

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):-11వ వ్యవసాయ గణన పకడ్బందీగానిర్వహించాలని,వ్యవసాయ అధికారులు రైతులకు అండగా వుంటూ క్షేత్రస్థాయిలో తిరిగి రైతుల తో మమేకం అవుతూ రైతుల సమస్యలను తెలుసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం రోజు కలెక్టరేట్ సమావేశం మందిరంలో 11వ వ్యవసాయ గణన శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ శిక్షణ హాజరైన వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డి ఏ ఓ, యమ్ ఏ ఓ, ఏ ఈ ఓ ల కు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 11వ వ్యవసాయ గణన పకడ్బందీగా నిర్వహించి,త్వరగా పూర్తి చేయాలని కోరారు.92 క్లస్టర్ గ్రామాలు ఉన్నాయని, సంబంధిత అధికారులందరూ క్షేత్రస్థాయిలో ఉంటూ రైతుల సమస్యలను తెలుసుకోవాలన్నారు.గ్రామాలలో రైతు వేదికలునిర్వహించాలన్నారు. వ్యవసాయంలో రైతుల కు లాభసాటి గా వుండే పంటల మీద అవగాహన కల్పించాలన్నారు. రైతులతో మంచిగా మాట్లాడుతూ స్నేహపూర్వకంగా ఉండాలని తెలిపారు. రైతులకు సంబంధించిన అన్ని అంశాలను తెలియపరుస్తూ సమాచారం డాటా ట్యాబ్ ఎంట్రీలో తప్పకుండా పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రణాళికా అధికారి శామ్యూల్, ఎస్ ఓ రాజమ్మ ,జిల్లా వ్యవసాయాధికారి గోపాల్, అసిస్టెంట్ డైరక్టర్ అగ్రికల్చర్ అధికారి నీలిమ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు, ఎమ్ పి స్ ఓ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లిని ఎవరైనా అవహేళన చేస్తే నాలుక కోస్తాం.. తస్మాస్ జాగ్రత్త

### - ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి) తినిందితెలంగాణ తల్లిని అవహేళన చేస్తే నాలుక కోస్తాంమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హైదరాబాద్ లోని సీఎల్పీ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ తల్లి పైన బీఆర్ఎస్ అత్యంత హేయమైన, నీచమైన రాజకీయాలు చేస్తోందన్నారు.తల్లివిగ్రహావిష్కరణ తర్వాత కూడా దీక్షలు, ధర్నాలు చేయడం వారి అహంకారానికి పరాకాష్టన్నారు. పదేళ్ల లో తెలంగాణ తల్లి విగ్రహానికి ఎందుకు అధికారిక గుర్తింపు ఇవ్వలేదో ముందు సమాధానం చెప్పాలన్నారు. తల్లి విగ్రహాన్ని ఎందుకు అధికారంగా ప్రతిష్టించలేదు..?.ప్రశ్నించారు.తెలంగాణ భవన్ లో పెట్టుకున్న విగ్రహాన్నే అధికారికంగా గుర్తించాలని డిమాండ్ చేయడం పరాకాష్ట ప్రతి రూపం అన్నారు .తెలంగాణ తల్లి విగ్రహం పై కేసీఆర్ కుట్ర లు చేశాడని..తెలంగాణ పిత గా తన విగ్రహాన్ని ఏర్పాటు చేయించుకోవాలనే తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించలేదున్నారు.తాను చనిపోయేంత వరకు తెలంగాణ లో బీఆర్ఎస్ పార్టీ నే అధికారంలో ఉంటుందని కేసీఆర్ భావించాడు..అందుకే తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా ప్రతిష్టంచలేదన్నారు.తన మరణం తర్వాత తెలంగాణ పిత గా తన విగ్రహాన్ని పెట్టించుకోవాలన్నదే కుట్ర చేసారని,ఉద్యమ సమయంలో మొట్టమొదటగా తెలంగాణ



తల్లి విగ్రహన్నీ ఆలేరు నియోజకవర్గం రాజపేట మండలం బేగం పేట గ్రామంలో ఇలంతో రుపమ్ తోనే విగ్రహాన్ని నెలకొల్పిరన్నారు.మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికీ ఆమోదయోగ్యమైన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు..ఆ విగ్రహంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆడబిడ్డ ను చూసుకుంటున్నారు..ఆకుపచ్చని రంగులో తల్లి విగ్రహం చూస్తుంటే ఆనందం తో ఒళ్ళు పులకరించి పోతుంది..ఇలాంటి అద్భుతమైన తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, శిల్పి కి ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూసి ఓర్వ లేక బీఆర్ఎస్ ధర్నాలు, దీక్షలు అంటోంది..తెలంగాణ భవన్ లో కవిత దీక్ష చేస్తున్నారు..? ఆమె దీక్ష ఎందుకని ప్రశ్నించారు..?

తెలంగాణ తల్లి విగ్రహం తనలా లేదని ఆమె దీక్ష చేస్తుందా..? నీ లాగా వజ్ర వైడూర్యాలు, కిరీటాలు, ధగధగా మెరిసే పట్టు చీరలు తెలంగాణ తల్లికి లేవని బాధ పడుతున్నావా..? అని ఒక చేతిలో లిక్కర్ బాటిల్ పెట్టి ఫామ్ హౌస్ లు, గెస్ట్ హౌస్ ల్లో తెలంగాణ తల్లి ఉన్నట్లు పెట్టాలా.? కొంచెమైనా సిగ్గుండాలి మాట్లాడటానికి ఆయన అన్నారు.ఏ మొహం పెట్టుకొని దీక్ష చేస్తున్నారు..?..తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారంగా ఎందుకు ప్రతిష్ట లేదని మీ అయ్య ఫామ్ హౌస్ ముందు దీక్ష చేయి..అమ్మ ను మార్చారని కేటీఆర్ అంటున్నాడు.. మాట్లాడటానికి సిగ్గుండాలి .ఎంమీరు కనీసం అమ్మ ను గుర్తించని బిడ్డలు మీరు.. అమ్మ ను అనాధ చేసిన నీచులు, రాక్షసులు, కిరాతకులు మీరు తెలంగాణ తల్లిని అనాథ గా మార్చి తెలంగాణ భవన్ లో బందీ చేసింది మీరు..అమ్మ గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు.. మా ముఖ్యమంత్రి అమ్మ ను గుర్తించి, సగర్వంగా సచివాలయంలో నడిబొడ్డులోప్రతిష్టించారు..అమ్మకు తెలంగాణ రూపాన్ని ఇచ్చి రాష్ట్ర ప్రజల ఇలవేల్పుగా మార్చారు.కేటీఆర్ ఇక కాస్కో.. తెలంగాణ తల్లి అవహేళన చేస్తే ఎవరిదైనా సరే నాలుక కోస్తాం.తస్మాస్ జాగ్రత్త అని ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.

## బంగారం వేలంలో బ్యాంకు అధికారుల బురిడీ

### జిల్లా వాసులకు రూ.13 లక్షల టోకరా



సిరిసిల్ల : జిల్లాలో బంగారం వేలంలో నకిలీవి అంటగట్టిన బ్యాంకర్ల వ్యవహారం తాజాగా వెలుగులోకి వచ్చింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులోని ఒక ప్రైవేటు బ్యాంకులో సుమారు 200 గ్రాముల బంగారం కుదువ పెట్టి రూ.13 లక్షల రుణం తీసుకున్నారు. ఈ మొత్తానికి వాయిదాలు చెల్లించకపోవడంతో ఆ బ్యాంకు వేలం వేసేందుకు తేదీలు ప్రకటించింది. ఈ విషయాన్ని ఆన్‌లైన్‌లో చూసిన వేములవాడ డివిజన్‌లోని ఇద్దరు నగల వ్యాపారులు వేలంలో పాల్గొనేందుకు పేర్లు నమోదు చేసుకున్నారు. నవంబరు 26న మణుగూరు వెళ్లి బ్యాంకు వేలంలో రూ.12.85 లక్షలకు బంగారం సొంతం చేసుకున్నారు. వేలం తర్వాత నాణ్యతను పరిశీలించుకునే అవకాశం లేకుండా పోయింది. దీంతో ఇంటికి వచ్చాక మర్నాడు ఆ బంగారం నాణ్యత పరీక్షించారు. వెండి కడియాలకు బంగారు పూత పూసి ఉంది. నకిలీవని తేలడంతో కంగుతిన్నారు.

### బ్యాంకు సిబ్బంది హస్తం

జిల్లా నుంచి కొందరు పలుకుబడి ఉన్న వారితో కలిసి మణుగూరులోని ప్రైవేటు బ్యాంకుకు వెళ్లారు. బంగారంతో బ్యాంకు నుంచి బయటకు వెళ్లాక తమకు సంబంధం లేదని వారు సమాధానమివ్వగా బాధితులు అక్కడి పోలీసులను సంప్రదించారు. వీరి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. ఆ ప్రైవేటు బ్యాంకులో గతంలో పని చేసిన మేనేజర్, అప్రైజరు కలిసి నకిలీ బంగారం కుదువ పెట్టి రుణం తీసుకున్నట్లు విచారణలో తేలింది. దీంతో పాటు మణుగూరులోని మరో నాలుగు బ్యాంకుల్లో అయిదుగురు సభ్యుల ముఠా బంగారు కడ్డీలు, బ్రాస్‌లెట్‌లు, గాజులు కుదువ పెట్టి సుమారు రూ.25 లక్షల వరకు రుణం తీసుకున్నట్లు పోలీసుల విచారణలో బయటపడింది. లక్షలాది రూపాయలు తీసుకుని నకిలీ బంగారం అంటగట్టిన బ్యాంకు వారు చేతులెత్తేయడంతో బాధితులు లబోదిబోమంటున్నారు.

### గతంలోనూ..

జిల్లాలో బోయినపల్లి మండలానికి చెందినవారు నకిలీ బంగారం విక్రయ ముఠా వలలో పడి రూ.6 లక్షలు నష్టపోయారు. నకిలీ బంగారం విక్రయ ముఠా సభ్యులు తొలుత ఫోన్‌లో పరిచయమయ్యారు. కిలో బంగారం రూ.6 లక్షలకు ఇస్తామని నమ్మబలికారు. ఇద్దరు కలిసి రూ.6 లక్షల నగదుతో కర్ణాటకకు వెళ్లారు. అక్కడ వీరిని మాయమాటలతో పలు ప్రాంతాలు తిప్పించారు. సాయంత్రం నగర శివారు ప్రాంతానికి తీసుకెళ్లి, వీరి వద్ద నుంచి రూ.6 లక్షల నగదు తీసుకుని కిలో బంగారు కడ్డీని అప్పగించారు. ఇంటికి వచ్చాక ఆ కడ్డీని పరిశీలించగా అది బంగారం పూత పూసిన కడ్డీగా తేలింది. దీనిపై అప్పుడు వేములవాడ సబ్ డివిజన్‌లోని ఒక సీఐని విచారణకు ఆదేశించారు. ముఠా సభ్యుల ఆచూకీ నేటికీ దొరకలేదు.




## ఉద్యోగుల రక్తదానం అభినందనీయం

కామారెడ్డి కలెక్టరేట్: రక్తదానం చేసి ప్రాణాలు కాపాడవచ్చని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని ఖజానశాఖ అధికారులు, సిబ్బంది మంగళవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రక్తదానం చేసిన ఖజానశాఖ ఉద్యోగులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ రాజన్న, కోశాధికారి వెంకటేశ్వర్లు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి, ఎస్టీవో సాయిరెడ్డి, రెడ్‌క్రాస్ ప్రతినిధులు దేవేందర్, నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై సమీక్ష

కామారెడ్డి కలెక్టరేట్: రోడ్డు ప్రమాదాల నివారణకు కృషిచేయాలని జిల్లా పాలనాధికారి పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం రోడ్డు భద్రతపై ఆయా శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట విద్యుత్తు దీపాలు, సూచికలు ఏర్పాటు చేయించాలని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సింధుశర్మ సూచించారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ పీడీ శ్రీనివాస్‌రావు, ర.భ శాఖ ఈఈ రవిశంకర్, డీఎస్పీ నాగేశ్వర్‌రావు, డీపీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు దరఖాస్తులు పరిష్కరించాలి

కామారెడ్డి కలెక్టరేట్: ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం 2025లో వచ్చిన ఓటరు దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జుక్కల్ నియోజకవర్గంలో 1443, ఎల్లారెడ్డిలో 1419, కామారెడ్డిలో 2352 దరఖాస్తులు వచ్చాయని గుర్తుచేశారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఓటరు నమోదు దరఖాస్తులను ఈ నెల 25వ తేదీలోగా పరిశీలించి ముందుకు పంపించాలని ఆదేశించారు. 30న తుది ఓటరు జాబితా వెల్లడిస్తామని తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ రూపొందించిన పోలింగ్ స్టేషన్లో పొరపాట్లు ఉంటే ఈ నెల 12న జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవాలి

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి (నేటితరం ప్రతినిధి):- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12 వ తేదీ లోపు తెలియజేయాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి హనుమంత రావు రాజకీయ పార్టీలకు తెలిపారు.మంగళవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఈ నెల 7 వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో ముసాయిదా జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు జిల్లాలో మొత్తం 426గ్రామ పంచాయతీలు, 3698 వార్డులు ఉండగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ 3698 పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు. ఈ ముసాయిదా



జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల , 12న అన్ని మండలాల్లో అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు.వచ్చిన అభ్యంతరాలను 13వ తేదీన పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.2024 డిసెంబర్ 13 వరకు వినతులు, అభ్యంతరాల ప్రక్రియ జరుగుతుందన్నారు. తుది ఓటరు జాబితాను 2024 డిసెంబర్ 17న ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హనుమంత రావు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.